తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
10 సెప్టెంబర్ 2026
పేజీలు : 8
Follow :

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై అవగాహన కల్పించే వాల్ పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి,సెప్టెంబర్ 09(జనంసాక్షి) :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి)తో తయారు చేసిన వినాయక విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి తెలిపారు.తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టిజిపి సిబి) ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వినాయక చవితి సందర్భంగా పర్యావరణహిత విగ్రహాలను వినియోగించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల జలాశయాలు, చెరువులు, ఇతర నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా నీటి వనరుల పరిరక్షణతో పాటు పర్యావరణాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.– 2,000 మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ : పర్యావరణహిత వినాయక చవితిని ప్రోత్సహించేందుకు 2,000 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని సూచించారు. మట్టి విగ్రహాల వినియోగంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని, జలాశయాలు కాలుష్యానికి గురికాకుండా నిమజ్జన కార్యక్రమాలను పర్యావరణహితంగా నిర్వహించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ సైంటిస్ట్ ఈ. కనకజ్యోతి, ఏవో పెద్దపల్లి బి. ప్రకాష్, సూపరింటెండెంట్ కోటేశ్వర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీవాణి ,తదితరులు పాల్గొన్నారు.



# చైన్ దొంగతనం చేసిన ముగ్గురు నిందితుల అరెస్ట్

**1.5 తులాల బంగారం,బైక్ స్వాధీనం..**

**రాయికల్ సెప్టెంబర్ 09 (జనంసాక్షి)** రాయికల్ పట్టణంలో వృద్ధురాలి ఇంట చైన్ దొంగతనానికి పాల్పడిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. రాయికల్ ఇటిక్యాల ఎక్స్ రోడ్ వద్ద నివాసముంటున్న కల్లెడ నర్సు (71) అనే వృద్ధురాలు ఈ నెల 4వ తేదీ రాత్రి భోజనం చేసి పడుకున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఆమె మెడలోని ఒకటిన్నర తులాల బంగారు గొలుసును దొంగిలించి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన రాయికల్ పోలీసులు దర్యాప్తు చేపట్టి, బుధవారం రోజున కుమ్మరిపల్లి బస్ స్టాండ్ వద్ద బండిపై వస్తున్న ఇటికియాల్ ఎక్స్ రోడ్కు చెందిన పల్లికొండ నరేష్ (25), తోపరపు నవనీత్ (19), కల్లెడ మనోజ్ (19) అనే ముగ్గురు నిందితులను పట్టుకున్నారు.విచారణలో నేరాన్ని ఒప్పుకోవడంతో నిందితుల నుంచి ?2,00,000 విలువైన 1.5 తులాల బంగారు చైన్,ఒక బైక్ను స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్కు తరలించారు.ఈ కేసును త్వరితగతిన ఛేదించిన రూరల్ సిఐ సుధాకర్, ఎస్ఐ సుధీర్ రావు,సిబ్బంది శ్రీనివాస్, విజయ్, తిరుమల్లను జగిత్యాల డిఎస్పీ కె. పురుషోత్తమ్ రెడ్డి అభినందించి బహుమతులు అందజేశారు. ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో మిగతా 11లో

# గ్యాస్ సిలిండర్ లో నిలువు దోపిడీ




**కథలాపూర్ సెప్టెంబర్ 9 (జనం సాక్షి)** కథలాపూర్ మండలంలోని చింతకుంట గ్రామంలో ఓ సంస్థ కీ చెందిన గ్యాస్ సిలిండర్ నిండు సిలిండర్ బుడ్డి నుండి కాళీ బుడ్డి లోకి నింపుతున్న డెలివరీ సిబ్బందిని గ్రామస్తులు గుర్తించి పట్టుకున్నందుకు బండి వదిలి సిలిండర్ ఆటో ని వదిలి డ్రైవర్ పరారు కావడం జరిగింది అట్టి సిలిండర్ బుడ్డితో ఉన్న వాహనాన్ని సర్పంచ్ నాగం భూమయ్య మరియు గ్రామస్తులు గ్రామపంచాయతీలో పెట్టడం జరిగింది. ఇలాంటి చర్యలను ఖండిస్తూ ప్రజలను మోసం చేస్తున్న సంస్థల పై చర్య తీసుకోవాలని వారి డిమాండ్ చేయడం జరిగింది.

# వీణవంకలో ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

**❍మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి: హుజురాబాద్ ఏసిపి మాధవి**

**❍పోలీస్ నిబంధనలు పాటిస్తూ శోభాయాత్ర, నిమజ్జనం నిర్వహించాలి**




**వీణవంక సెప్టెంబర్ 8 (జనంసాక్షి)** వీణవంక మండల కేంద్రంలోని స్థానిక గణపతి ఫంక్షన్ హాల్లోగణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ సూచించిన అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి హుజురాబాద్ ఏసిపి మాధవి సూచించారు.మండలంలోని గణేష్ మండపాల ఏర్పాటుకు ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియడం జరిగింది.ఆన్లైన్ ప్రోటల్ ద్వారా మండల పాల వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.పోలీసుల సహకారంతో గణేష్ మండపాల ఆన్లైన్ నమోదు విధానం మండపాల వివరాలను ముందుగానే తెలుసుకొని మా భద్రత బందోబస్తు ఏర్పాట్లను సమర్థవంతంగా చేపట్టేందుకు మాత్రమే ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలియజేయడం జరిగింది.గణేష్ మండపాల నిర్వాహకులు మొబైల్ లేదా పోలీసుల సహకారంతో నేరుగా వివరాలను నమోదు చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో దరఖాస్తులను అందించాలని సూచించారు. ప్రజలకు ప్రజా రవాణాకు ఆటంకం కలుగకుండా మండపాలు ఏర్పాటు చేసే ప్రదేశాలను ప్రజలకు అత్యవసర వాహనాలకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలియజేశారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మండప కమిటీ సభ్యులు ఫోన్ నెంబరు అందుబాటులో ఉంచాలని చెప్పారు. శోభయాత్రలో ఎట్టి పరిస్థితిలో అవాంచనియ సంఘటనలు జరగకుండా సూచించడం జరిగింది. శోభయాత్ర నిర్మిత సమయంలో నిమజ్జనం పూర్తి అయ్యేలా నిర్ణయాలు తీసుకోవాలని తెలియజేశారు. శోభయాత్రలు నిర్వహించే వాహనాన్ని ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని వారన్నారు.పోలీస్ శాఖ సూచించిన నియమ నిబంధనలు పాటిస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శాంతి సోదర భావంతో,కులమతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జమ్మికుంట రూరల్ సిఐ పులి వెంకట్,వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి లు విజ్ఞప్తి చేయడం జరిగింది.మండలంలోని మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు ప్రజాప్రతినిధులు,గణేష్ మండప నిర్వాహకులు,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి: ఎస్సై అనిల్ కుమార్



**మల్లాపూర్, సెప్టెంబరు 8 (జనంసాక్షి):** గణేష్ నవ రాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావర ణంలో నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీస్ లకు సహకరించాలని ఎస్సై అనిల్ కుమార్ సూచించారు. బుధవారం మల్లాపూర్ పోలీస్ స్టేషన్లో గ్రామ సర్పంచులు మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపా ల నిర్వాహకులు స్థానిక ముస్లిమ్ నాయకులతో సమన్వయం సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు గణేష్ పోర్టల్-2026లో తమ మండపానికి సంబంధించిన వివరాలను తప్పనిస రిగా నమోదు చేసుకోవాలని, ప్రజా రవాణాకు, అత్యవ సర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగ కుండా గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవాల న్నారు. ప్రతి మండపం వద్ద వలంటీర్లు 24-7 అందుబా టులో ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని, మండపం వద్ద జరిగే అన్ని కార్యక్రమాలకు పూర్తి బాధ్యత మండప నిర్వాహకులదేనని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. మండపాలను పోలీ స్ సిబ్బంది తరచూ సందర్శించి పరిస్థితులను పర్యవేక్షిస్తారని, మండపాల వద్ద మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు వంటి చర్యల కు పాల్పడే వారిపై, అలాగే వాటిని నియంత్రించడంలో నిర్లక్ష్యం వహించే మండప నిర్వాహకులపై కూడా కేసు లు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. గణేష్ నిమజ్జనం రోజున డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా డీజేలను వినియోగిస్తే డీజే నిర్వా హకులతో పాటు సంబంధిత మం డప నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ముస్లిం సోదరులు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం చేయూత



**సిరికొండ, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):** సిరికొండ మండలం చిన్నవాల్గొట్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాల్లో భాగంగా విద్యార్థులకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దడివే గణేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న దుస్తులు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడంతో పాటు విద్యార్థులందరికీ సమానమైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఈ సదుపాయం దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని వివిధ సదుపాయాలు కల్పించడం అభినందనీయమని కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలిపారు. ఉచిత దుస్తులు అందడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సమానత్వ భావన పెంపొందడంతో పాటు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై చదువుపై దృష్టి సారించేందుకు ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, మహిళా సంఘం అధ్యక్షురాలు విజయ, మహిళా సంఘం సీసీ సత్యానందం, సీఏ రాజేశ్వర్, ఎఫ్ఏ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ



**ముస్తాబాద్ సెప్టెంబర్ 09( జనం సాక్షి)**కొండాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు గ్రామశాఖ గంతరాజు , మండల్ ఉపాధ్యక్షులు యారటి కర్ణాకర్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు చెక్కుల పంపిణి చేయటం జరిగింది, ఈ సందర్భంగా యారటి కరుణాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఆసరుగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి సానిధి కోసం దరఖాస్తు చేసుకున్న వెనివెంటనే ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది ఎలాంటి పైరోలు లేకుండా నేరుగా లబ్ధిదారుని ఇంటికి చేరుతుంది. ఇదే ఇందిరమ్మ రాజ్యం అంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మైపాల్ రెడ్డి చేతుల మీకే అందించారు. దర్ర పోచవ్వ -18,000, ఇందెల భాస్కర్ -41,000, మహమ్మద్ రజియా బేగం -31,000,గంధం మలయ్య -17,500, ఎండి సన-27,500, మొత్తం 1,35,500 రూపాయల చెక్కులు పంపిణి చేయటం జరిగింది ఇ కార్యక్రమం లో మండల్ , సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పద్మారెడ్డి, యారటి భరత్ పాల్గొనటం జరిగింది

## ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై బి ఎల్ ఏలతో సమావేశం



**ముస్తాబాద్ సెప్టెంబర్ (9 జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎండి ఫారుక్ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై బి ఎల్ ఏ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఎండి ఫారుక్ మాట్లాడుతూ ఓటర్ జాబితాలో పేర్లలో ఉన్నతప్పులను సరిచేయడం, అర్హత ఉండి ఇప్పటివరకు గుర్తించి నమోదు చేయడం జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పరిశీలించాలి. ఆరులైన వారిని ఓటర్ జాబితాలో పేరు ఉండే విధంగా చూడాలని బి ఎల్ ఓ లను కోరారు.

# చర్చల పేరిట కాలయాపన తగదు వెంటనే పిఆర్‌సి అమలు చేయాలి



**గంగాధర సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ అభియాన్ లో భాగంగా ఈరోజు కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో మండల శాఖ ఆధ్వర్యంలో గట్టుబూత్కూర్, ఘర్షకుర్తి కాసారం మల్లాపూర్ కురిక్యాల ఉప్పరమల్యాల గంగాధర ఆదర్శ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్దఎత్తున మద్దతుగా సభ్యత్వాన్ని స్వీకరించారు సభ్యత్వ అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కరీంనగర్ జిల్లా తపస్ ప్రధాన కార్యదర్శి జారతి నర్సయ్య పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి అమలు చేయకపోవడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో ఆర్థికశీగా నష్టపోతున్నారని చర్చల పేరిట కాలయాపన చేయకుండా వెంటనే రిపోర్ట్ తెప్పించుకొని 53% ఫిట్మెంటుతో అమలు చేయాలని పెండింగ్లో ఉన్న 6ణూా లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లు సిపిఎస్ ను రద్దు చేసి ూ్రూా అమలు చేయాలని జీవో 25న సవరించి ప్రాథమిక పాఠశాలలో తరగతి గదికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాం డ్ చేయడం జరిగింది. ఆదర్శ పాఠశాల ఉపా ధ్యాయులకు 010 హెడ్ కింద జీతాలను చెల్లించి ప్రభుత్వంలో విలీనం చేయాలని కేజీబీ ఉపాధ్యాయు లకు మినిమం టైమ్ స్కేల్ ను వర్తింపచేయాలని ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల బిల్లులన్నీ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా సభ్యత్వాన్ని స్వీకరించిన ఉపాధ్యాయుని ఉపాధ్యా యులుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు కట్టా రాజేశ్వర్ గారు ఉపాధ్యక్షులు ఓపి రఘురాం గారు మండల శాఖ అధ్యక్షులు బోయిన శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి కుంట లచ్చయ్య పి. వెంకటరవ ుణ ఎ.మల్లికార్జున్ ముద్రగడ మురలీకృష్ణ .వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందించాలి



**ముస్తాబాద్ సెప్టెంబర్ 09 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు ప్రెస్‌మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ,బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించామని తెలిపారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కనీసం 7 గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. ఒకవైపు వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పొలాలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుతం పంటలు పొట్టదశకు చేరుకున్న నేపథ్యంలో యూరియా అవసరం ఎంతో ఉందని, కానీ రైతులకు సరిపడా యూరియా అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, అవసరానికి సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని ముస్తాబాద్ బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు చెవుల మల్లేశం, రైతు నాయకులు తాళ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పారమిత పాఠశాలలో ప్రతిభకు ప్రోత్సాహం



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** విద్యార్థుల్లో విద్యాపరమైన ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు, వారిలో పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించేందుకు నగరంలోని "పారమిత ఉన్నత పాఠశాల" ప్రత్యేకంగా భారీ నగదు స్కాలర్‌షిప్‌లను అందజేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులను చదువుతో పాటు, క్రీడా, సాంస్కృతిక రంగాలలో ముందుకు వెళుతూ విద్యార్థుల లక్ష్యం నెరవేరే విధంగా సంసిద్ధం చేయాలనే ఉద్దేశ్యంతో పాఠశాల యాజమాన్యం ఈ ప్రోత్సాహక పథకాన్ని రూపొందించింది. పాఠశాలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 2025 -26 విద్యాసంవత్సరంలో విద్యార్థుల అకడమిక్ ప్రతిభతో పాటు, ఒలంపియాడ్స్, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో చూపిన నైపుణ్యాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహిస్తూ చిన్న నాటి నుండే చదువు ప్రాముఖ్యతతో పాటు పిల్లల్లో దాగి ఉన్న క్రీడలు, సాంస్కృతిక కళలను గుర్తించి వారికి ఇష్టం ఉన్న రంగాలను ప్రోత్సహిస్తూ, ఆయా రంగాలలో భవిష్యత్తుకు సమర్ధవంతమైన నాయకులను అందించగలం అనే ఆలోచనతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ... విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారికి సరైన ప్రోత్సాహం అందించడం తమ ప్రధాన ఉద్దేశ్యమని "ప్రతిభను గుర్తిద్దాం ప్రోత్సహిద్దాం - భవిష్యత్తును నిర్మిద్దాం" అనే లక్ష్యంతో పారమిత పాఠశాల ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీ వాతావరణం ఏర్పడుతుందని పాఠశాల భావిస్తో ంది. విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారికి సరైన సమయంలో సరైన క్రమంలో ప్రోత్సాహం అందించడం తమ ప్రధాన లక్ష్యమని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులను తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు మాట్లాడుతూ... మా పిల్లలకు విలువలతో కూడిన విద్యతో పాటు జాతీయ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు గలిగిన పాఠశాల కరీంనగర్ పట్టణంలో ఉండడం అలాగే తమ పిల్లలు ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని హర్షాతిరేకం వ్యక్తం చేశారు. ఇలాంటి పాఠశాలలో చదువుతున్న మా పిల్లలను తమ పిల్లలుగా భావించి వారిని సక్రమ మార్గంలో నడిపిస్తున్న పారమిత యాజమాన్యానికి, పాఠశాల ఛైర్మన్ ప్రసాదరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పారమిత డైరెక్టర్లు ప్రసూన ప్రసాదరావు, రశ్మిత, రాకేశ్, ప్రాచీ, అనుకర్ రావు, వినోదరావు, , ప్రధానోపా ధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, శ్రీకర్, గోపి సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తాతా మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం



**సిరికొండ , సెప్టెంబర్ 9 (జనం సాక్షి ):**తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను గడ్కోల్ కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న దళిత నాయకుడిని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని, ఇది ఒక్క వ్యక్తికి జరిగిన అవమానం కాదని.. దళిత సమాజ ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్యగా భావిస్తున్నామని వారు అన్నారు.మన జాతి బిడ్డను అవమానించడం అంటే మన సమాజాన్ని, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అవమానించడమే" అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. దళితుల హక్కులు, ఆత్మగౌరవం విషయంలో ఎలాంటి అవమానకర వ్యాఖ్యలు చేసినా ఐక్యంగా ప్రతిఘటించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ ఘటనకు నిరసనగా గడ్కోల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు,అంబేద్కర్ యువజన నాయకులు తరలివచ్చారు.దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు అందరూ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందన్నారు. ముఖ్యంగా రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఉన్న వారిపై మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని సూచించారు. దళితుల మనోభావాల ను దెబ్బతీసే వ్యాఖ్యలకు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండన తెలియజేయాలని కోరారు .నిరసన కార్యక్రమంలో గడ్కోల్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు వెల్పూర్ గంగారెడ్డి, సర్పంచ్ సంద్రలత శంకర్, వార్డు సభ్యులు, అంబేద్కర్ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర చోరీ కేసులో మరో దొంగ అరెస్ట్ బైక్ స్వాధీనం



**గంగాధర, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):**తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా దొంగల ముఠాలోని మరో నిందితుడు గజవెల్లి వంశీని గంగాధర పోలీసులు బుధవారం మధురానగర్‌లో అరెస్ట్ చేశారు. మరో చోరీకి పాల్పడే ఉద్దేశంతో మధురానగర్‌కు వచ్చిన సమయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.గంగాధర ఎస్సై బి. వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.ఇటీవల తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న కొండ శశికాంత్, సిహెచ్ సంతోష్, గజవెల్లి వంశీ తదితరులతో కూడిన ముఠాపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో పరారీలో ఉన్న నిందితుడు గజవెల్లి వంశీ మధురానగర్ పరిసర ప్రాంతాల్లో మరో చోరీకి ప్రయత్నించేందుకు వచ్చినట్లు సమాచారం అందగా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి మధురానగర్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న ద్విచక్ర వాహనాన్ని నేరానికి ఉపయోగించిన వాహనంగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు .విచారణలో గజవెల్లి వంశీ గతంలో కొండ శశికాంత్, సంతోష్ లతో కలిసి గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళం వేసిన ఇళ్లను రెక్కీ చేసి చోరీలకు పాల్పడినట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు.మరో నిందితుడు సిహెచ్. సంతోష్ పరారీలో ఉన్నాడని, అతని ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్సై బి. వంశీకృష్ణ తెలిపారు.

# పంట పొట్ట దశలో కరెంట్ కోతల దెబ్బ



**సిరికొండ, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**ఖరీఫ్ పంటలు కీలకమైన పొట్ట దశకు చేరుకున్న సమయంలో సిరికొండ మండల రైతులకు విద్యుత్ కష్టాలు వెంటాడుతున్నాయి. ఒకవైపు వర్షాలు సకాలంలో లేక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొనగా.. మరోవైపు పంటలకు నీరందించాల్సిన సమయంలో వ్యవసాయ విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా మారడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వర్షం కోసం ఆకాశం వైపు.. కరెంట్ కోసం మోటార్ వైపు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత నెలలో వ్యవసాయానికి 12 గంటల పాటు విద్యుత్ సరఫరా జరిగిందని రైతులు చెబుతున్నారు. ఈ నెల 3వ తేదీ వరకు కూడా 12 గంటల సరఫరా కొనసాగిందని, 4వ తేదీ నుంచి మాత్రం విద్యుత్ సరఫరా సమయాల్లో గందరగోళం నెలకొన్నదని పేర్కొంటున్నారు. ఒకరోజు ఉదయం 5 గంటలకు కరెంట్ వస్తే.. మరుసటి రోజు 7.30 గంటలకు, మరో రోజు 5.15 గంటలకు సరఫరా ప్రారంభమైందని తెలిపారు. సెప్టెంబర్ 7న ఉదయం 6.30 గంటలకు, 8న 6 గంటలకు, తాజాగా 9న 7.30 గంటలకు విద్యుత్ సరఫరా ప్రారంభమైందని రైతులు చెబుతున్నారు.ఉదయం విద్యుత్ వచ్చే సమయం రోజుకో విధంగా మారుతున్నప్పటికీ.. సాయంత్రం 4.45 గంటలకు సరఫరా నిలిపివేసే సమయం మాత్రం యథావిధిగా ఉంటోందని రైతులు వాపోతున్నారు. దీనికి తోడు తరచూ బ్రేక్‌డౌన్‌లు, ఎల్ఆర్ పేరుతో మధ్యలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం వల్ల అందుబాటులో ఉన్న కొద్దిపాటి సమయంలో కూడా మోటార్లు నడపలేకపోతున్నామని అంటున్నారు. పొట్ట దశలో నీరు అత్యవసరం మండలంలోని కొండూర్, పెద్దవాల్గొట్, చిన్నవాల్గొట్, గడ్కోల్, తాళ్ల రామడుగు, మైలారం, కొండాపూర్, హుస్సేన్‌నగర్, న్యావనం ది, రావుట్ల తదితర గ్రామాల్లో పంటలు ప్రస్తుతం పొట్ట దశలో ఉన్నాయి. ఈ దశలో పంటలకు నీటి అవసరం అధికంగా ఉంటుంది. అయితే వర్షాలు సరిగా లేకపోవడంతో బోర్లు, మోటార్ల ద్వారా పంటలను కాపాడుకునేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. వర్షాలు కురవకపోవడంతో ఇప్పటికే పంటలపై ఆందోళన నెలకొనగా.. బోరు మోటార్లు నడిపేంద ుకు కరెంట్ కూడా సక్రమంగా రాకపోవడంతో రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. కరెంట్ వచ్చే సమయం ముందుగా తెలియక తెల్లవారుజామునే పొలాలకు వెళ్లి మోటార్ల వద్ద వేచి చూడాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. వర్షం పడటం లేదు.. పంటకు నీరు అవసరం. బోరు మోటార్ నడుపుదామంటే కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియదు. వచ్చినా బ్రేక్‌డౌన్, ఎల్ఆర్ అంటూ మధ్యలో తీసేస్తున్నారు. వర్షం లేక పంట ఎండిపోతుంటే.. కరెంట్ లేక మిగిలిన పంట కూడా దెబ్బతింటే మా పరిస్థితి ఏంటి?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

## నీటికుంటలో మునిగి రైతు మృతి



**నిజాంసాగర్:** మండలంలోని హసన్‌పల్లి గ్రామానికి చెందిన సుంకే సాయిలు (38) అనే రైతు ప్రమాదవశాత్తు నీటికుంటలో మునిగి మృతి చెందాడు. బుధవారం ఉదయం పొలానికి నీరు అందించేందుకు వెళ్లిన సాయిలు గ్రామ పరిధిలోని బోయినోళ్ల జాలకుంట తూము వద్ద ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. విషయం గమనించిన స్థానికులు వెంటనే ఆయనను నీటిలో నుంచి బయటకు తీసుకురాగా, అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.మృతుడి భార్య అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజాంసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్సై శివకుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నలంద హైస్కూల్ లో మండల స్థాయి క్రీడా పోటీలు

**ఆర్మూర్,సెప్టెంబర్ 9(జనంసాక్షి):**ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని మామిడిపల్లి లో గల నలంద హైస్కూల్ లో మండల స్థాయి క్రీడా పోటీలు సెప్టెంబర్ 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మూడు రోజులు పాటు మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నామని నలంద యాజమాన్యం తెలిపారు.ఆర్మూర్ మండల పరిధిలోని అర్బన్,రూరల్ ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనన్నూరు.విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలని కన్వీనర్ ఎంఈఓ రవీందర్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి.గోపిరెడ్డి ఈ సందర్భంగా కోరారు.మండల స్థాయి అర్బన్ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బావేష్ మిశ్రా,జిల్లా డీఈవో పార్శీ అశోక్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు ముఖ్య అతిథులుగా రానున్నారు.ఇట్టి మండల స్థాయి క్రీడ పోటీలకు ఆర్గనైజింగ్ సెక్రెటరీగా గోపిరెడ్డి,కన్వీనర్ గా ఆర్మూర్ ఎంఈఓ రవీందర్,కో-కన్వీనర్ గా లక్కారం సాగర్, నలంద స్కూల్ ప్రిన్సిపాల్ వ్యవహరించనున్నారు.

## పట్టణ అభివృద్ధికి 100 కోట్ల నిధులు కేటాయించండి



**ఆర్మూర్,సెప్టెంబర్ 9(జనంసాక్షి):**అసెంబ్లీ ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్ మున్సిపల్ పట్టణ అభివృద్ధికి 100 కోట్లు నిధులు కేటాయించాలని వినతితో తెలిపారు. మున్సిపల్ నూతనం భవన నిర్మాణం కు రూ. 7.50కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు.నియోజకవర్గంలోని పలు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని,ఖరీఫ్ పంట కోసం గుత్ప ఎత్తిపోతల నుండి నీటి విడుదలను తక్షణమే చేయాలని కోరారు. ఎమ్మెల్యే పలు అంశాలను ప్రస్తావించగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.నిధుల మంజూరుకు హామీని ఇచ్చారని,తక్షణమే నీటి విడుదలను చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత సమాచారం

**గంగాధర సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** గంగాధర సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు నేడు 10-09-2026 గురువారం రోజున 132ఎజ ఇస్లాంపూర్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తు పనులు చేపట్టనున్నందున ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు గంగాధర సబ్‌స్టేషన్, బూరుగుపల్లి సబ్‌స్టేషన్, ర్యాళ్లపల్లి సబ్‌స్టేషన్, నర్సింలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి, విద్యుత్ శాఖకు సహకరించగలరని ఎఈ తెలిపారు.

# మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు

గంభీరావుపేట సెప్టెంబర్ 9 జనంసాక్షి: మహిళలు, విద్యార్థినుల భద్రతపై అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా షీ టీమ్ తెలిపింది. జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే సూచనల మేరకు షీ టీమ్ బృందం గంభీరావుపేట మండలం లోని గజసింగవరం, గోరంటాల గ్రామాల్లోని జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల ను సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించిం ది. ఈ సందర్భంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, అత్యవసర సేవలు 1930, 112, టీ-సేఫ్, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై వివరించారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే నిర్భయంగా షీ టీమ్ నంబర్ 87126 56425కు ఫిర్యాదు చేయాలని సూచించా రు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకు ంటామని తెలిపారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు స్పందించకూడదని, వ్యక్తిగత సమాచా రాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, రవి, సిబ్బంది ప్రియాంక, శ్రీలత, శ్రీనివాస్‌తో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

గంభీరావుపేట సెప్టెంబర్ 9 జనం సాక్షి: ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరిం చుకుని తెలంగాణ భాషా దినోత్సవాన్ని గంభీరావుపే ఎటలోని కేజీ టు పీజీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు యం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కాళోజీ జీవితం, సాహిత్య ప్రస్థానం, తెలంగాణ భాషా యాస కోసం ఆయన చేసిన కృషిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు మల్లికార్జున్, శివకుమార్ మాట్లాడు తూ తెలంగాణ యాస, భాష, సంస్కృతి పరిరక్షణ కోసం కాళోజీ నారాయణరావు చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, సమస్యలపై తన రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన కాళోజీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు తెలంగాణ భాషా ప్రత్యేకతను, కాళోజీ సాహిత్యం లోని సామాజిక సందేశాలను తెలుసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. మాతృభాషపై అభిమానం పెంపొందించుకోవడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, తెలుగు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు



# కరీంనగర్‌లో రాష్ట్రస్థాయి యోగా పోటీలు

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 09, ( జనం సాక్షి) కరీంనగర్‌లో రాష్ట్రస్థాయి యోగా పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 11, 12 తేదీల్లో కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో సబ్‌జూనియర్, జూనియర్ బాలబాలికల విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలంగాణ యోగ అసోసియేషన్ చైర్మన్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ తెలిపారు. కరీంనగర్‌లోని తారక హోటల్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "ప్రతి ఇంటా యోగ" నినాదంతో కరీంనగర్ యోగాకు ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. 1993లో ఏర్పడిన కరీంనగర్ జిల్లా యోగ అసోసియేషన్ అప్పటి నుంచి జిల్లాలో యోగా క్రీడాభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తోందని తెలిపారు. అసోసియేషన్ కృషి ఫలితంగా 2004 నుంచి కరీంనగర్ జిల్లా 16 సార్లు రాష్ట్రస్థాయి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిందని చెప్పారు. జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు అంతర్జాతీ య యోగా పోటీల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి పలు పతకాలు సాధించారని తెలిపారు. యోగాలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రొఫెషనల్ కోర్సుల్లో స్పోర్ట్స్ కోటా ద్వారా ప్రయోజనాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు . ఈ రాష్ట్రస్థాయి పోటీలకు తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి సుమారు 800 మంది క్రీడాకారులు, 50 మంది కోచ్‌లు, మేనేజర్లు, 40 మంది టెక్నికల్ ఆఫీషియల్స్ హాజరుకానున్నారని రవీందర్ సింగ్ తెలిపారు. సబ్‌జూనియర్ విభాగంలో 8--10, 10--12, 12--14 సంవత్సరాల వయసు విభాగాల్లో, జూనియర్ విభాగంలో 14--16, 16--18 సంవత్సరాల వయసు విభాగాల్లో పోటీలు జరుగుతాయని చెప్పారు. క్రీడాకారుల కోసం ప్రత్యేక వసతి, భోజన సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. బాలికలకు భగత్‌నగం లోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో, బాలురకు వివేకానంద సీబీఎస్ పాఠశాలలో వసతి ఏర్పాటు చేశామని చెప్పారు. క్రీడాకారులకు ఉచిత భోజనం తో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. 2017 నుంచి 2024 వరకు కరీంనగర్ రాష్ట్రస్థాయి యోగా పోటీలకు వరుసగా ఆతిథ్యం ఇచ్చిందని, అదే సంప్రదాయాన్ని కొనసాగి స్తూ ఈసారి కూడా పోటీల విజయవంతానికి పలు కమిటీలను ఏర్పాటు చేసి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచే క్రీడాకారుల ను వచ్చే నెల 3వ తేదీ నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగే జాతీయస్థాయి యోగా పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్టుకు ఎంపిక చేయనున్నట్లు రవీందర్ సింగ్ తెలిపారు. జాతీయస్థాయిలో ప్రతిభ చూపిన వారికి అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే అవకాశం లభిస్తుందని చెప్పారు. ఈ నెల 11న ఉదయం 11 గంటలకు జరిగే ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, మేడిపల్లి సత్యం, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, వివేకానంద సీబీఎస్ పాఠశాల కరస్పాం డెంట్ డాక్టర్ సుధాకర్ రావు, ప్రముఖ ఫిజిషియన్ డాక్టర్ రఘురామన్, రాష్ట్ర యోగ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.ఎన్. రెడ్డి, ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు జె. మనోహర్ కుమార్ తదితరులు హాజరుకాను న్నారు. సమావేశంలో తెలంగాణ యోగ అసోసియేష న్ ప్రధాన కార్యదర్శి, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు నాగిరెడ్డి సిద్ధారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రామకృష్ణ, కోశాధికారి స్వరూప చారి, కోచ్‌లు కిష్టయ్య, మల్లేశ్వరి, ఆనంద్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు



## గణేష్ నవరాత్రి ఉత్సవాలలో డీజే శబ్దాలు చేయరాదని



కమ్మర్పల్లి సెప్టెంబర్ 09(జనంసాక్షి)గణేష్ నవరాత్రి ఉత్సవాలలో డీజే సిస్టమ్స్,సౌండ్ సిస్టమ్స్ అధిక శబ్దాలు చేయరాదని సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రభుత్వా నిబంధనలు ఉన్నాయని బుధవారం రోజున కమ్మర్పల్లి ఎస్ ఐ సి హెచ్. సతీష్ డిజే ఆపరేటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి స్పష్టంగా తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి డీజీలను ఏర్పాటు చేస్తే సంబంధిత డీజే ఆపరేటర్ల పైన చట్టాపరమైన కేసులు నమోదు చేయడంతో పాటు సౌండ్ సిస్టం పరికరాలను సీజ్ చేయడం జరుగుతుం దని హెచ్చరించారు. గణేష్ మండపాల వద్ద శోభ యాత్ర నిమజ్జనం సమయంలో గానీ డీజే సౌండ్ సిస్టం బాక్స్ వాల్స్ ఉపయోగించరాదని సూచించారు. డీజే ఆపరేటర్లను తహసీల్దార్ సమక్షంలో హాజరపరిచి బైండోవర్ చేశారు. ప్రజలు గణేష్ నవరాత్రులు ఆనందకరమైన వాతావరణంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిర్వహించుకోవాలి అని నిర్వాహకులకు పోలీస్ శాఖ వారు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## ఇల్లందకుంట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గూడెపు ఓదేలు



జమ్మికుంట, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)ఇల్లంతకుంట మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మల్యాల గ్రామానికి చెందిన గూడెపు ఓదేలు ను రాష్ట్ర చైర్మన్ మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయ ణ నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఈ విషయంపై ఓదేలు మాట్లాడుతూ టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెం ట్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు గూడెపు ఓదేలు కు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నియామక పత్రం అందించడం జరిగిందని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించిన టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణకి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇల్లందకుం ట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిత్యం కృషి చేస్తానని గూడెపు ఓదేలు తెలిపారు.

## వీణవంక మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




వీణవంక సెప్టెంబర్ 9(జనం సాక్షి) వీణవంక మండల పరిధిలో ఇటీవల దొంగతనాలు జరుగు తున్న నేపథ్యంలో మండ లంలోని ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి కోరారు. మండలంలోని గ్రామ ప్రజలు శుభకార్యాలు లేదా ఇతర అవసరాల నిమిత్తం తమ ఇళ్లకు తాళాలు వేసి ఊరికి వెళ్లే సమయంలో తమ ఇళ్ల భద్రతకు సంబంధించిన ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా అనుమానస్పదంగా వ్యక్తులు లేదా అనుమానస్పద కార్యకలాపాలు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు గాని, ఎస్ఐ కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ ఆవుల తిరుపతి ప్రజల కోరారు.

# పీయం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఫ్రెషర్స్ సందడి




**సిరికొండ, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):** సిరికొండ మండల కేంద్రంలోని పీయం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించారు. నూతన విద్యార్థుల్లో ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో తారాచంద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో విలువైనదని, ఈ దశలోనే భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచిం చారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర కృషితో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు..ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నూతన విద్యార్థులకు కళాశాల కుటుంబం తరఫున హృదయపూర్వక స్వాగతం పలికారు. కళాశాలలో అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యా రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, క్రమశిక్షణను పెంపొందించుకోవాలని అన్నారు.ఫ్రెషర్స్ పార్టీ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు, వివిధ సాంస్కృతిక, వినోద కార్యక్రమాలతో సందడి చేశారు. నూతన విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించగా, సీనియర్ విద్యార్థులు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తారాచంద్, ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాళోజీ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం



**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి), సెప్టెంబర్ 9:** ప్రజాకవి, పద్మవిభూషణ్ డా. కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను బుధవారం ఆర్‌జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ శ్రీ మాలోతు రాముడు ముఖ్య అతిథిగా హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప కవి, మానవతావాది అని కొనియాడారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారని తెలిపారు. కాళోజీ ఆశయాలు, నినాదాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతిని అధికారికంగా తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహిస్తోందని, తెలుగు భాష గొప్పతనాన్ని, తెలంగాణ యాస, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.కార్యక్రమంలో అధికార ప్రతినిధి ఎన్. వేణుగోపాల్, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్, వకీల్‌పల్లి సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్‌తో పాటు వివిధ విభాగాధిపతులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విలువలతో కూడిన కుటుంబాన్ని నిర్మించుకోవాలి




**ఆర్మూర్,సెప్టెంబర్ 9(జనంసాక్షి):** విశ్వ హిందూ పరిషత్ ఇందూర్ జిల్లా ఆర్మూర్ నగరం ఆధ్వర్యంలో స్థాపన దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భాగంగా యువకులతో ఉట్టి కొట్టించారు.ముఖ్య వక్త నగర సహా కార్యవహా బౌద్ధిక్ ప్రముఖ్ దయ సాగర్ హిందుత్వాన్ని,హిందువులను ఉద్దేశించి మాట్లాడుతూ కెరీర్ ముసుగులో కుటుంబ వ్యవస్థను నాశనం చేసుకోవద్దన్నారు.కుటుంబ విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా గుర్తు ఏరుగాలన్నారు.హిందువుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుందని,ఇతర మతస్తుల సంఖ్య తీవ్రంగా పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయానికి పెళ్లిళ్ల చేసుకొని కుటుంబ జీవనంసాగించాలన్నారు.ఆధునిక జీవన విధానం, కెరీర్ అభివృద్ధి,ఆర్థిక ప్రగతి పేరుతో కుటుంబ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.కెరీర్ ఎంత ముఖ్యమో కుటుంబం కూడా అంతే ముఖ్యమని ,వ్యక్తిగత అభివృద్ధితో పాటు కుటుంబం, సమాజం పట్ల బాధ్యతను యువత గుర్తించాలని హిందువులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హిందూ సమాజం ఎదుర్కొంటున్న సామాజిక సవాళ్లు,కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పులు,యువత ఎదుర్కొంటున్న సమస్యలు,మతమార్పిడులు,మహిళలు--యువత భద్రత, జనాభా సమతుల్యత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.కెరీర్ కోసం కుటుంబాన్ని వాయిదా వేస్తూ పోతే ఒక దశలో కుటుంబమే లేకుండా పోయే పరిస్థితి వస్తుందన్నారు.ఆస్తులు సంపాదించడం మాత్రమే జీవిత లక్ష్యం కాదు .విలువలతో కూడిన కుటుంబాన్ని నిర్మించడం, పిల్లలనుబాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం కూడా ప్రతి వ్యక్తి బాధ్యత" అని అన్నారు.హిందూ సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడం, మతమార్పిడులపై చైతన్యం కల్పించడం,మహిళలు, యువతకు ఎదురవుతున్న సామాజిక సమస్యలపై అవగాహన పెంచడం, కుటుంబ వ్యవస్థను పరిరక్షించడం వంటి అంశాలపై విశ్వహిందూ పరిషత్ మరింత విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్,జిల్లా విశేషా సంపర్క ప్రముఖ్ ఆర్మూర్ ప్రభారీ అల్జపూర్ అక్షయ్, నగర కార్యదర్శి కొంగి,ఉపాధ్యక్షులు గంజాల ప్రేమ్ ,బజరంగ్ దళ్ సంయోజక్ కత్తి శ్రీనివాస్,సురక్ష ప్రముఖ్ ప్రవీణ్, సత్సంగ్ ప్రముఖ్ సచిన్,సప్తహిక్ మిలన్ ప్రముఖ్ అరవింద్,బలోపాసన ప్రముఖ్ సాయి,బజరంగ్ దళ్ అభి,సేవ ప్రముఖ్ శ్రీకాంత్, సంస్కృత ప్రముఖ్ యోగేష్, ప్రచార ప్రముఖ్ అనురాగ్,రిషి,బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద వృద్ధ మహిళలకు మధురమ్మ ట్రస్ట్ చీరల పంపిణీ



**హుజురాబాద్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** బుధవారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు హుజరాబాద్ మండలంలోని రాజపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సూచించిన 30 మంది పేద వృద్ధ మహిళలకు చీరలను ట్రస్టు నిర్వాహకులు సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్, సర్పంచ్ కటుకూరి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ శనిగరపు ఐలయ్య చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ... మధురమ్మ ట్రస్ట్ వారి నిరంతర సేవా కార్యక్రమాలు వెలకట్టలేమని, మా గ్రామ పేద వృద్ధులకు చీరలు అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కృపారాణి, వార్డు సభ్యులు గిన్నారపు లక్ష్మి, నోముల కోమల, పత్తి మంజుల, ఈర్ల రాజు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభం



**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో బాస్కెట్ బాల్ పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.రామగుండం ఏరియా-1 లోని డబ్ల్యూ పిఎస్ అండ్ జీ ఏ విభాగం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో బాస్కెట్ బాల్ క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఏరియా వర్క్ షాప్ డీజీఎం జితేందర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం డీజీఎం జితేందర్ సింగ్ క్రీడాకారులతో కరచాలనం చేసి పరిచయం చేసుకుని, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, టీం స్పిరిట్, స్నేహభావం పెంపొందించడమే ఈ క్రీడా పోటీల లక్ష్యమని అన్నారు. ఉద్యోగులు పని ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. పోటీల్లో వివిధ గనులు, విభాగాల నుండి వచ్చిన క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి హనుమంతరావు, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గాండ్ల రాజయ్య క్రీడాకారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బేటీ బచావో బేటీ పడావో పై అవగాహన



**మంథని, సెప్టెంబర్ 09, (జనంసాక్షి):** జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మంథని పట్టణంలోని ప్రణామ్ డే కేర్ సెంటర్ నందు బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కసందర్భంగా కో-ఆర్డినేటర్ దయ అరుణ, జెండర్ స్పెషలిస్ట్ బి. సంస్కృతి, ఎం.టి.ఎస్ ఈ. స్వర్ణలత లు మాట్లాడుతూ వయోవృద్ధులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి, టోల్ ఫ్రీ నంబర్ల ప్రాముఖ్యత, వాటి ఉద్దేశాన్ని వివరించారు. అలాగే వయోవృద్ధుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న కార్యక్రమాలు, సేవల గురించి, టోల్ ఫ్రీ నంబర్ల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా కాజా మొయినుద్దీన్, రాజమౌళి గౌడ్, దత్త గౌడ్ పాల్గొని వయోవృద్ధుల సంక్షేమంపై తమ సందేశాన్ని అందించారు.

# తహశీల్దార్ కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు



**పెద్ద కొడప్గల్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా పెద్ద కొడప్గల్ తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాళోజీ సమాజానికి చేసిన సేవలను, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను స్మరించుకున్నారు. అనంతరం తహసీల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ... కాళోజీ నారాయణరావు తన రచనల ద్వారా ప్రజల సమస్యలను ప్రతిబింబించడమే కాకుండా, సామాజిక చైతన్యం కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కాజా షరీఫ్, గిర్దావార్ రామ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్, ఎంపీఎస్‌వో సాయిలు, సిబ్బంది పద్మ, నాగమణి, బాల్‌రాజ్, రమేష్, రాజు, మారుతి, తదితరులు పాల్గొన్నారు

# సభ అధ్యక్షునికి జరిగిన తీరు ప్రజాస్వామ్యానికి అవమానం



**భిక్కనూరు సెప్టెంబర్ 09 (జనం సాక్షి):** –శాసనసభ స్పీకర్ పై బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తూ,భిక్కనూరు పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం చౌరస్తాలో ధర్నా నిర్వహించారు, ఈసందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టి.పి.సి.సి రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభ స్పీకర్ పై బి.ఆర్.ఎస్ నాయకులు దుర్భాషలాడుతూ అవమానించేలా మాట్లాడటం ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని తీవ్రస్థాయిలో మండిపడ్డారు, ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తికి ఇవ్వాల్సిన గౌరవం బాధ్యత ప్రతి రాజకీయపార్టీపై ఉందన్నారు,రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని,వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలతో రాజకీయాలను దిగజార్చడం తగదని హితవు పలికారు, ఇకనైనా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఇలాంటి దిగజారుడు రాజకీయాలను మానుకోవాలని డిమాండ్ చేశారు ,ధర్నా కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగన్న గారి నరేందర్ రెడ్డి,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పొట్టిగిని శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తుడుం జీవన్, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ వెంకటేష్, మాజీ వైస్ ఎం.పీ.పీ బైండ్ల సుదర్శన్, పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి, దయాకర్ రెడ్డి,లోకేష్, బాబు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అసంపూర్తిగా మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు

వెల్గటూర్,సెప్టెంబర్(జనం సాక్షి)వెల్గటూర్ మండల కేంద్రంలో మిషన్ భగీరథ పైప్ లైన్ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడం తో వాహన దారులకు ,కాలి నడకన వెళ్ళే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పనులను నత్త నడకన కొనసాగిస్తూ కొన్ని చోట్ల మట్టి పూడ్చి మరికొన్ని చోట్ల వదిలేశారు చినుకు పడితే చిత్తడిగా మారుతున్న దారి మరింత ఇబ్బందికరంగా పరిణమిస్తుంది..సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎమ్మార్పీఎస్ జాతీయ సదస్సుకు రుద్రంగి ఎమ్మార్పీఎస్ నాయకులు



**రుద్రంగి సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ లో సత్యసాయి కన్వెన్షన్ హాల్లో జరిగిన ఎమ్మార్పీఎస్ జాతీయ సదస్సులో నాయకులు పాల్గొన్నారు రుద్రంగి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.ఎస్సీ వర్గీకరణ సాధన కోసం వరంగల్ లో జాతీయ సదస్సుకు నలుమూలల నుండి వేలాదిగా మాదిగలు, ఎమ్మార్పీఎస్ శ్రేణులు హాజరయ్యారు.మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రుద్రంగి మండలం నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లి జాతీయ సదస్సును విజయవంతం చేశారు.ఈ సభలో రుద్రంగి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ దయ్యాల నారాయణ, సీనియర్ నాయకుడు నరేష్, హనుమంతు లక్ష్మీరాజం, జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బిక్షపతి, ఎమ్మెస్పీ జిల్లా ఇంచార్జ్ కానాపురం లక్ష్మణ్, అడ్వకేట్ బొడ్డు నరేష్, రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్, గుండా థామస్, లక్ష్మణ్, సామెల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల ఇంచార్జ్ దయ్యాల నారాయణ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ సుదీర్ఘంగా 30 సంవత్సరాల పోరాట ఫలితమే వర్గీకరణ సాధించుకున్నాం మరియు ఇతర సామాజిక అంశాల పట్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటాం మరియు ఎమ్మార్పీఎస్ మండలాలలో మరియు జిల్లాలలో నూతన అధ్యక్షులను నియమించుకొని అక్టోబర్ 7న అమరావతిలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# కరీంనగర్ ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



**కరీంనగర్ సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**డా. బి.ఆర్. అంబేద్కర్ బస్‌స్టేషన్ ఆవరణలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. బస్‌స్టేషన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు రాసిన ప్రతి అక్షరం తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ప్రజల సమస్యలను తన రచనల ద్వారా నిర్భయంగా వ్యక్తం చేసిన కాళోజీ ఆశయాలు, నిజాయితీతో కూడిన పోరాట స్ఫూర్తి భావితరాలకు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజా చైతన్యం కోసం కాళోజీ చేసిన కృషిని ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది స్మరించుకున్నారు. ఆయన సాహిత్యం, ప్రజా ఉద్యమ స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు .కార్యక్రమంలో కరీంనగర్ జోన్ విజిలెన్స్ అధికారి టి. భార్రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యదర్శి పి. శ్రవణ్ కుమార్, పర్సనల్ ఆఫీసర్ ఎం. సంపత్ కుమార్, అకౌంట్స్ ఆఫీసర్ పి. రవికుమార్, సూపర్వైజర్లు ఎన్. శ్రీనివాస్, జి. శ్రీధర్, పి. కిరణ్, వేణుగోపాల్, గీతాకృష్ణతో పాటు జోనల్, రీజినల్ కార్యాలయాల సిబ్బంది పాల్గొని కాళోజీకి ఘన నివాళులర్పించారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 జనం సాక్షి :** పోలీసు శాఖలో పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన దృష్ట్యా నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియం లో కొనసాగుతున్న ప్రీ రిక్రూట్ మెంట్ శిక్షణ శిబిరాన్ని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యతో కలిసి కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా అభ్యర్థులకు విలువైన సలహాలు, సూచనలు అందించారు. రీజనింగ్ ఎబిలిటీ, ఆంగ్లం, గణితం అంశాలలో ఎక్కువ మార్కులు సాధించడానికి పాటించాల్సిన పద్ధతుల గురించి మెళకువలు తెలియజేశారు. ఉద్యోగార్థులకు తానే స్వయంగా నైపుణ్య సామర్థ్య పరీక్షలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగాలకు విపరీతమైన పోటీ నెలకొని ఉన్న ప్రస్తుత తరుణంలో ఏకాగ్రత, పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తేనే కొలువు సాధించగల్గుతారని సూచించారు. గమ్యాన్ని చేరుకునే వరకు నిరంతర ప్రయత్నాన్ని కొనసాగిస్తూ దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశం చేశారు. ప్రపంచంలో అసాధ్యం అన్నది ఏదీ లేదని, సరైన ప్రణాళిక, కష్టపడే తత్వం, సానుకూల దృక్పథంతో కూడిన కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని ఉద్యోగార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందింపజేశారు. రెండు నెలల పాటు సెల్ ఫోన్, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని, ముందస్తు శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. అంకితభావం, పట్టుదల, ఏకాగ్రతతో చదువుతూ ఉచిత శిక్షణ తరగతులను కొలువుల సాధనకు అనుకూలంగా మలచుకోవాలని సూచించారు. అనవసర భయాలను విడనాడి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, నిరంతర సాధన ద్వారా పోలీస్ రిక్రూట్ మెంట్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ, హైదరాబాద్ లో అందించే కోచింగ్ కు ఏమాత్రం తక్కువ కాకుండా మరింత మెరుగైన మెటీరియల్ తో పాటు, నిష్ణాతులైన ఫ్యాకల్టీచే స్థానికంగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేయించామని చెప్పారు. ప్రీ రిక్రూట్ మెంట్ ట్రైనింగ్ కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ అన్ని విధాలుగా తోడ్పాటును అందించారని జిల్లా పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం అందించడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు. అర్హత కలిగిన సమర్థవంతులైన అభ్యర్థులు పోలీస్ ఉద్యోగాలను సాధించి, ప్రజలకు సేవలందించాలనే సంకల్పంతో జిల్లా యంత్రాంగం సహకారంతో ఈ ఉచిత ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. దీని ప్రాధాన్యతను అభ్యర్థులు గుర్తెరగాలని, క్రమం తప్పకుండా తరగతులకు హాజరై, నిరంతర సాధన చేయాలని సీ.పీ సూచించారు. రెండు నెలల పాటు వినోదాలు, వేడుకలకు దూరంగా ఉండి, ఏకాగ్రతతో కృషి చేస్తే పోలీస్ శాఖలో చేరాలనే కలను సాకారం చేసుకోగల్గుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి, భాగ్యకిరణ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ భాగ్య్ ఏ.సీ.పి ప్రకాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల హక్కుల కోసం 10న చలో హైదరాబాద్

**క్షరెనగర్ టౌన్, సెప్టెంబర్ 09, ( జనం సాక్షి )**ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల హక్కుల సాధన కోసం ఈ నెల 10న హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు టీజీఈ జేఏసీ నాయకులు తెలిపారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించే సభకు సుమారు లక్ష మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తరలిరానున్నట్లు పేర్కొన్నారు.ప్రధానంగా రెండో పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను 15.47 శాతం మేర విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు, పెన్షనర్ల బకాయి లను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో



ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం జరుగుతోందని నాయకులు ఆరోపించారు. పీఆర్సీ అమలు విషయంలో ఇప్పటికే పలుమార్లు గడువులు ముగిసినా నిర్ణయం తీసుకోలేదని పేర్కొన్నారు. పెండింగ్ డీఏలు, రిటైర్డ్ ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల బకాయిలు కూడా వెంటనే చెల్లించాలని కోరారు.సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరణ, ఉద్యోగుల ఆరోగ్య పథకం సమస్యల పరిష్కారం, పెండింగ్ బిల్లుల చెల్లింపు వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం చేపడుతున్న మూడో దశ ఉద్యమంలో భాగంగా నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగు లు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంప్లాయిస్ మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.

# తప్పు చేసిన వారు ఎంతవారైనా తప్పించుకోలేరు


**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 జనం సాక్షి :** పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు, జిల్లా కోర్ట్ పబ్లిక్ ప్రసిక్యూటర్ పీపీ రాజేశ్వర్ రెడ్డి పకడ్బందీ వాదనలతో నిరూపితమైన నేరం. పుట్టినరోజు వేడుకల్లో డిజే సౌండ్ ఎక్కువ పెట్టవద్దు అన్నందుకు మనసులో కక్ష పెంచుకుని ఒక వ్యక్తిని ఖతం చేద్దామనుకుని కత్తితో కడుపులో పొడిచి హత్యాయత్నం చేసిన కేసులో షేక్ గౌస్ కు ఐదు సంవత్సరాల కఠిన కారగార శిక్ష విధిస్తూ నిజామాబాద్ సెషన్స్ జడ్జి జీవిఎన్ భారత లక్ష్మి బుధవారం తీర్పు వెల్లడించ్చినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.పీపీ తెలిపిన వివరాలు. నవీపేట్ మండలం ధర్యపూర్ గ్రామం నివాసులైన షేక్ అమన్, షేక్ గౌస్ లు అన్నదమ్ములు. అమన్ పుట్టినరోజు సందర్భంగా ఇంటి బయట వేడుకలు జరుపుకునే సమయంలో డిజే సౌండ్ ఎక్కువగా పెట్టడం మూలంగా సౌండ్ తో ఇబ్బందిగా ఉందని షేక్ సోహైల్ అనే యువకుడు అభ్యంతరం తెలిపిన, అన్నదమ్ములిద్దరు ఎంతకు పట్టించుకోలేదని నవీపేట్ పోలీస్ లకు ఫోన్ కాల్ చేయడంతో వారు సంఘటన స్థలంకు వచ్చి డిజే సౌండ్ ను ఆపివేయించడం తో ఇది మనసులో పెట్టుకున్న షేక్ గౌస్ కక్ష పెంచుకుని సోహైల్ ను ఖతం చేద్దామని నిర్ణయించుకుని 2024 నవంబర్, 18 న అర్ధరాత్రి గ్రామంలో తన స్నేహితులతో మాట్లాడుతున్న గౌస్ పై తాను



తెచ్చుకున్న కత్తితో కడుపులో పొడిచి తీవ్రమైన గాయాలు చేసి హత్యాయత్నం చేశాడనే నేర అభియోగాలు కోర్టు విచారణలో రుజువయినట్లు నిర్ధారిస్తూ సెషన్స్ జడ్జి తీర్పు చెబుతూ భారతీయ న్యాయ సంహిత ప్రకారం ఐదు సంవత్సరాల కఠిన జైలుశిక్ష తో పాటు వేయి రూపాయలు జరిమానా విధించినట్లు పిపి రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా రెండు నెలల జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారని ఆయన వివరించారు. పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు, జిల్లా కోర్ట్ పబ్లిక్ ప్రసిక్యూటర్ పీపీ రాజేశ్వర్ రెడ్డి పకడ్బందీ వాదనలతో నిరూపితమైన నేరం.పుట్టినరోజు వేడుకల్లో డిజే సౌండ్ ఎక్కువ పెట్టవద్దు అన్నందుకు మనసులో కక్ష పెంచుకుని ఒక వ్యక్తిని ఖతం చేద్దామనుకుని కత్తితో కడుపులో పొడిచి హత్యాయత్నం చేసిన కేసులో షేక్ గౌస్ కు ఐదు సంవత్సరాల కఠిన కారగార శిక్ష విధిస్తూ నిజామాబాద్ సెషన్స్ జడ్జి జీవిఎన్ భారత లక్ష్మి బుధవారం తీర్పు వెల్లడించ్చినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

# బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

**రుద్రంగి సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిన్న కాంగ్రెస్ పార్టీ పై, ఎమ్మెల్యే పై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, కొమిరె శంకర్ మాట్లాడుతూ.. అవకాశవాదంతో కాదు, అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. రుద్రంగి బిడ్డ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే అయ్యారు, అభివృద్ధి జరుగుతుంది అందులో భాగస్వాములుగా ఉండాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని విమర్శించే ముందు మీ బిఆర్ఎస్ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఏ పార్టీ నుండి వచ్చారో గుర్తుంచుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో, ఎంపీ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు మీ బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టారని అన్నారు. అభివృద్ధికి సహకరించకుండా విమర్శలు చేయడం బిఆర్ఎస్ పార్టీ



నాయకుల నైజం అని అన్నారు.కొచ్చాగుట్ట తండా రోడ్డు కోసం రెండు కోట్లు మీ మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు శాంక్షన్ ఇచ్చారని అంటున్నారు, మరి మీరు ప్రొసీడింగ్ కాపీ ఎందుకు చూపెట్టడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధికి బిఆర్ఎస్ నాయకులు సహకరించకున్నా పర్వాలేదు కానీ, అడ్డుకోవద్దని హితవు పలికారు.ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను తిడితేనే లీడర్లు అవుతామనే భ్రమలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యేను తిడితే లీడర్లు కారు, ప్రజాసేవ, అభివృద్ధి చేస్తేనే లీడర్లు అవుతారని, అందుకే ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఓడిస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విప్ చేసిన అభివృద్ధి పనుల ప్రొసీడింగ్ పత్రాలను చూపిస్తూ మాట్లాడారు .ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షు డు అక్కినపెల్లి శ్రీనివాస్, ఆత్మ కమిటీ మెంబర్ కట్కూరి దాసు, వార్డు మెంబర్లు లావుడ్యా సతీష్, గుగ్గిళ్ల వెంకటేష్, నాయకులు గడ్డం శ్రీనివాస్, తర్రె లింగం, పుట్కపు మహేష్, పుదరి ప్రశాంత్, పొగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెర్కిట్ కాల్వ స్థలంలో అక్రమ కమర్షియల్ నిర్మాణం



**ఆర్మూర్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ లో నిజాంసాగర్ సబ్ కాల్వ స్థలంలో నిర్మించే అక్రమ నిర్మాణాన్ని నీటిపారుదల,రెవెన్యూ శాఖల అధికారులు కలిసి బుధవారం జాయింట్ సర్వే చేశారు. పట్టణంలోని పెర్కిట్ లో గల నిజాంసాగర్ సబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ నెంబర్ 82/2/1 కాల్వ స్థలంలో ఎంజె ఆసుపత్రి ఎదురుగా ఒక వ్యక్తి అక్రమ కమర్షియల్ నిర్మాణం చేపడుతున్నారు.కాల్వ స్థలంలో నిర్మాణాలు చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో నీటిపారుదల శాఖ ఏఈ చంద్రశేఖర్,రెవెన్యూ అధికారులు కలిసి సర్వే చేశారు.డిస్ట్రిబ్యూటరీ సబ్ కెనాల్ 30 మీటర్లు (92 ఫీట్లు) ఉంటుందని అధికారులు నిర్ధారించారు.కాల్వ స్థలంతో పాటు బఫర్ జోన్ సైతం ఉంటుందని చెప్పారు. కాల్వ స్థలంతో పాటు బఫర్ జోన్ లో నిర్మాణాలు చేస్తే నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.వీరి వెంట నీటిపారుదల శాఖకు చెందిన సిబ్బంది రాజు ఉన్నారు.

## భూమి రీ సర్వే పనులను పరిశీలించిన సర్పంచ్



**రామగిరి జనం సాక్షి :**రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో జరుగుతున్న భూమి రీ సర్వే పనులను బుధవారం గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమపివిరావు పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియలో భాగంగా అధికారులు, సర్వే సిబ్బంది చేపడుతున్న పనుల పురోగతిని ఆమె తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు మాట్లాడుతూ భూముల వివరాల నమోదు, హద్దుల నిర్ధారణ వంటి అంశాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రీ-సర్వే పనులను పారదర్శకంగా, సమగ్రంగా చేపట్టాలని సూచించారు. రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకుని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.గ్రామంలో రీ సర్వే పనులు నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే సిబ్బంది, గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకేషనల్ కాలేజీలో షీ టీమ్ అవగాహన సదస్సు



**జమ్మికుంట, సెప్టెంబర్ 09 (జనం సాక్షి) :**కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు షీ టీమ్ మెంబర్ స్వప్న బుధవారం జమ్మికుంట ఒకేషనల్ కాలేజీ నందు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం మెంబెర్ స్వప్న పిల్లలతో మాట్లాడుతూ కాలేజ్ అమ్మాయిలు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తుల తోటి జాగ్రత్తగా ఉండాలని ఎవరిని కూడా నమ్మి ఫోటోలు పంపకూడదని, ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీమ్ సెల్ నెంబర్ కు 8712670759 ఫిర్యాదు చేయాలని ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అన్నబోయిన రాజేందర్,అధ్యాపకులు సమ్మయ్య, అనిల్,రాజ్‌కుమార్,శ్రీవాణి,మౌనిక,సతీష్,కిషన్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం చెల్లించాలి సి.ఐ.టి.యు డిమాండ్



**భిక్కనూరు సెప్టెంబర్ 09 (జనం సాక్షి):**-రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళుతున్న ఆశావర్కర్లను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడని సి.ఐ.టి.యు జిల్లా నాయకులు కొత్త నర్సింలు తీవ్రంగా ఖండించారు, ఆశా వర్కర్ల అరెస్టులకు నిరసనగా భిక్కనూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం తాసిల్దార్ సునితా దేవికి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా కొత్త నర్సింలు మాట్లాడుతూ మహిళల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరించడం సరికాదని అన్నారు ఆశా వర్కర్ల సమస్యలపై తక్షణమే ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు, ఆశా వర్కర్లకు నెలసరి వేతనం రూ,18 వేలకు ఫిక్స్డ్ వేతనం చెల్లిస్తూ వారికి కావలసిన సౌకర్యాలు కల్పించి పని భారాన్ని తగ్గించాలని ఈ సందర్భంగా కోరారు,ఆశా వర్కర్ల పట్ల అసభ్యకర ంగా ప్రవర్తించిన పోలీసులపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,ఈకార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకులు, ఆశా వర్కర్లు పద్మ,లక్కర్స్ రజిత, పుష్ప,లక్ష్మి,రాధా,మౌనిక భారతి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 9 (జనంసాక్షి )**గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సిరిసిల్ల డీఎస్పీ కత్రోజు నాగేంద్ర చారి సూచించారు. ఇల్లంతకుంటలో గణేష్ మండపాల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా రవాణా, అత్యవసర వాహనాలకు ఇబ్బంది కలగకుండా మండపాలు ఏర్పాటు చేయాలని, డీజేలకు అనుమతి లేదని, పోలీసుల అనుమతితోనే సౌండ్ సిస్టమ్ వినియోగించాలని తెలిపారు. మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని, మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.సమావేశంలో సిరిసిల్ల రూరల్ సీఐ నాగేశ్వరరావు, ఎస్సై ఉపేంద్ర చారి, పోలీసు సిబ్బంది, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## కాటేపల్లి గ్రామస్థులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**పెద్ద కొడప్గల్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల తహసీల్దార్ కార్యాలయ ంలో బుధవారం కాటేపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను తహసీల్దార్ రాజశేఖర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలకు చేరవేయడంలో స్మార్ట్ రేషన్ కార్డు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజల సంక్షేమం, ఆహార భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీపీఓ రాములు, సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి

**మంథని, సెప్టెంబర్ 09,(జనంసాక్షి):** తెలంగాణ శాసనసభ స్పీకర్, దళిత నేత గడ్డం ప్రసాద్ పై ఎంఎల్సీ తాతా మధు అసభ్య పదజాలంతో దూషించడం తీవ్రంగా ఖండించదగిన విషయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ లు అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ.. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు శాసనమం డలి సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలనివారు వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీ ఆర్ ఎస్ పార్టీ మొదటి నుంచి దళితుల పట్ల చులకన భావన ఉందని స్పీకర్ ను కించపరిచే విధంగా వ్యవహరి స్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని



వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న బిఆర్ఎస్ పార్టీ కి రాబోయే రోజుల్లో దళితులు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశలో మున్సిపల్ కౌన్సిలర్ పెంటరి రాజు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజయ్య, సీనియర్ నాయకులు పేరవేని లింగయ్య, జంబోజు సమ్మయ్య, తోకల మల్లేష్, ఎరుకల రమేష్, పెట్టం రామస్వామి, దోరగోర్ల శ్రీనివాసు, అక్కపాక సది, ఆకుల శ్రీనివాసు, మచ్చిక దేవేందర్, మంథని శ్రీనివాస్, నాంపల్లి సతీష్, జంజర్ల సైలేందర్, రాదారపు సతీష్, కాశిపేట రాములు, పెట్టం తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

**జనంసాక్షి సెప్టెంబర్ 09,(జనంసాక్షి):**:విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విశేష కృషి చేస్తూ, విద్యారంగంలో అంకితభావంతో సేవలందిస్తున్న కృష్ణవేణి పాఠశాలలు, గోదావరిఖని, ఎన్టిపిసి ఉపాధ్యాయులకు అరుదైన గౌరవం దక్కింది .ట్రస్మా--పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతులమీదుగా కృష్ణవేణి పాఠశాలలకు చెందిన ఆరుగురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకున్న వారిలో: ఎం. రామకృష్ణ,ఎన్. రాజిరెడ్డి,పి. సత్యనారాయణ, సి. హెచ్.శైలజ,కె. మంజుష,పి. రాంబాబు ఉన్నారు.ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గోదావరిఖని, ఎన్టిపిసి చైర్మన్ పి. శ్రీనివాస్‌రెడ్డి,కరస్పాండెంట్ పి. మంజుల శ్రీనివాస్ రెడ్డి అవార్డు గ్రహీతలను అభినందించారు .విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి లక్షణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని యాజమాన్యం ప్రశంసించింది. ఉపాధ్యాయుల అంకితభావం, క్రమశిక్షణ, విద్యార్థుల పట్ల బాధ్యతాయుతమైన



సేవలకు ఈ పురస్కారాలు గుర్తింపుగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ గౌరవం మరింత బాధ్యతను పెంచింది..ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి, వారి సేవలను ప్రోత్సహించిన ట్రస్మా --పెద్దపల్లి జిల్లా బృందానికి కృష్ణవేణి పాఠశాలల యాజమాన్యం, అవార్డు గ్రహీతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ పురస్కారం తమపై మరింత బాధ్యతను పెంచిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని అవార్డు గ్రహీతలు తెలిపారు .ఉపాధ్యాయుల సేవలకు దక్కిన గౌరవం .విద్యార్థుల్లో జ్ఞానం, విలువలు, క్రమశిక్షణను పెంపొందిస్తూ విద్యారంగంలో విశేష సేవలంది స్తున్న ఉపాధ్యాయులకు లభించిన ఈ గౌరవం కృష్ణవేణి పాఠశాలల విద్యా ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలిచిందని యాజమాన్యం పేర్కొంది.ఉపాధ్యాయుల ప్రతిభను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహం అందించడం ద్వారా మరింత నాణ్యమైన విద్యను అందించేందుకు కృష్ణవేణి పాఠశాలలు ఎల్లప్పుడూ ముందుం టాయని యాజమాన్యం తెలిపింది.

# విడిభాగాల కొరతతో మూలనపడుతున్న భారీ యంత్రాలు

**యైటింక్లైన్ కాలనీ,(జనంసాక్షి) సెప్టెంబర్ 9:** సింగరేణి ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3లో అవసరమైన స్పేర్ పార్ట్స్, యంత్ర పరికరాలు అందుబాటులో లేక భారీ యంత్రాలు మూలనపడుతున్నాయని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్ ఆరోపించారు. ఓసీపీ-3 కృషి భవన్‌ను సందర్శించిన ఆయన కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. సంస్థ వందల కోట్ల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన 20కి పైగా డంపర్లు, సుమారు 22 డోజర్లలో ఎక్కువ భాగం విడిభాగాల కొరత కారణంగా వినియోగానికి దూరంగా ఉన్నాయని తెలిపారు. హోసులు, ఫిల్టర్లు, ట్రాన్స్‌మిషన్ స్పేర్స్, టైర్లు, పైపులు, ఓ-రింగ్స్ వంటి అత్యవసర సామగ్రి అందుబాటులో లేకపోవడంతో ఒక యంత్రంలోని పరికరాలను మరో యంత్రానికి అమర్చుకుని పనులు కొనసాగించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనివల్ల ఉత్పత్తికి అంతరాయం కలగడంతో



పాటు కార్మికులపై అదనపు పని భారం పడుతోం దని, భద్రతాపరమైన సమస్యలు కూడా తలెత్తుతు న్నాయని తెలిపారు.ఈ సందర్భంగా ఐలి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇంత పెద్ద సంస్థకు నిధుల కొరత పేరుతో అవసరమైన స్పేర్ పార్ట్స్ కొనుగోలు చేయలేకపోవడం దురదృష్టకరమన్నారు. యాజ మాన్యం వెంటనే స్పందించి అవసరమైన విడిభాగా లు, యంత్ర పరికరాలను సమకూర్చి నిలిచిపోయిన భారీ యంత్రాలకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.యంత్రాల కొరతను పరిష్కరించ కుండా కార్మికులపై అదనపు పని భారం మోపడం సరికాదన్నారు. భారీ యంత్రాలు ఇదే పరిస్థితిలో కొనసాగితే త్వరలోనే అవి పూర్తిగా పనికిరాకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఉత్పత్తి, కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్పేర్ పార్ట్స్ సమస్యను తక్షణమే పరిష్కరించి యంత్రాలను పూర్తి సామర్థ్యంతో అందుబాటులోకి తీసుకురావాలని యాజమాన్యాన్ని కోరారు.కార్యక్రమంలో బేతి చంద్రయ్య, ముసుకుల అనిల్‌రెడ్డి, హరిప్రసాద్, పల్లె నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధికి మూడేళ్ల కార్యాచరణ రూపొందించాలి

◆రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఏ. వాణి ప్రసాద్

◆ ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలి

◆ పర్యాటక అభివృద్ధి, జ్ఞాన భారతం మిషన్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి

పెద్దపల్లి,సెప్టెంబర్ 09(జనంసాక్షి) : ప్రతి జిల్లాలో ఉన్న ప్రత్యేక పర్యాటక సామర్థ్యాన్ని గుర్తించి, పర్యాటక రంగ అభివృద్ధికి మూడేళ్ల సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఏ. వాణి ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఏ. వాణి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలు, జ్ఞాన భారతం మిషన్ అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీలి తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.శాఖ పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఏ. వాణి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు ఒక ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ప్రతి జిల్లాలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాల్లో నిర్వహించాలని తెలిపారు. ప్రతి జిల్లాకు ప్రత్యేకమైన పర్యాటక బలాన్ని గుర్తించి, దానికి అనుగుణంగా జిల్లా పర్యాటక గుర్తింపు, బ్రాండింగ్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 142 వీకెండ్ గేట్‌వే పర్యాటక ప్రాంతాలను గుర్తించామని, ఆయా ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, పెట్టుబడి అవకాశాలు, ప్రచార కార్యక్రమాలను సమగ్రంగా రూపొందించాలని తెలిపారు. పీపీపీ ఆధారిత పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏ. వాణి ప్రసాద్ సూచించారు. ప్రతి జిల్లాలో పీపీపీ విధానంలో చేపట్టేందుకు అనువైన పర్యాటక ప్రాజెక్టులను గుర్తించాలని, పర్యాటక ప్రాజెక్టులకు అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలని తెలిపారు. ప్రాజెక్టు ప్రతిపాదనలు, సాధ్యాసాధ్యాల నివేదికలు, ఆర్ఎఫ్‌పీలు, ఈఓఐలు సిద్ధం చేసి అవసరమైన అనుమతులు పొందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రైవేట్ పెట్టుబడిదారులను గుర్తించి, వారితో సమావేశాలు నిర్వహిస్తూ పెట్టుబడులను ఆకర్షించాలని తెలిపారు. ప్రభుత్వ భూములు, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని పర్యాటక రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించాలని సూచించారు. సీఎస్ఆర్ నిధుల సమీకరణ, వివిధ ప్రభుత్వ పథకాల అనుసంధానం ద్వారా పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన వనరులను సమీకరించాలని తెలిపారు.పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సూచించారు. గుర్తించిన ముఖ్యమైన, అభివృద్ధి చెందుతున్న పర్యాటక ప్రాంతాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, భద్రత కోసం సీసీ కెమెరాలు, వాచ్ అండ్ వార్డ్ సిబ్బంది, ఆపరేషన్, నిర్వహణ సిబ్బంది, సైన్‌బోర్డులు, సమాచార కియోస్కులు, శిక్షణ పొందిన స్థానిక గైడ్లు, టికెటింగ్ సౌకర్యం, ఫుడ్ కోర్టులు, దివ్యాంగులకు అనుకూలమైన మార్గాలు, రహదారులు వంటి సౌకర్యాలను ప్రాధాన్యతా క్రమంలో కల్పించాలని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 8 జిల్లాల్లో 16 వారసత్వ ప్రదేశాలను గుర్తించి వాటి అభివృద్ధికి రూ. 8.45 కోట్లతో చర్యలు





చేపడుతున్నట్లు తెలిపారు. ఆయా వారసత్వ ప్రదేశాలను పర్యాటక ఆకర్షణలుగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా పర్యాటక గుర్తింపు, బ్రాండింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏ. వాణి ప్రసాద్ తెలిపారు. ప్రతి జిల్లాకు ప్రత్యేకమైన పర్యాటక అనుభవాలు, ఉత్పత్తులను అభివృద్ధి చేసి, ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను ఫ్లాగ్‌షిప్ డెస్టినేషన్లుగా గుర్తించి విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. జిల్లా బ్రాండింగ్‌తో పాటు ఫిల్మ్ టూరిజం, ప్రపంచ పర్యాటక దినోత్సవం వంటి కార్యక్రమాల ద్వారా పర్యాటక ప్రాంతాలకు మరింత ప్రచారం కల్పించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డి. ఈ. ఓ. శారద , సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి - అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

పెద్దపల్లి,సెప్టెంబర్ 09(జనంసాక్షి) : ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారికంగా నిర్వహించిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని తెలిపారు. విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేధాజ్ఞలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకులు కాళోజీ అని కొనియాడారు.తెలంగాణ సాధన ఉద్యమంలో కాళోజీ సాహిత్య స్ఫూర్తి, ఆయన రచనలు ప్రజల్లో గొప్ప చైతన్యాన్ని నింపాయని, ప్రజాకవి కాళోజీ రచనలు, సాహిత్యాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని, ముఖ్యంగా యువత కాళోజీ ఆలోచనా విధానాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ,సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పల్లవి స్కూల్ (సీబీఎస్ఈ), నిమ్మనపల్లిలో వైభవంగా 'తెలంగాణ భాషా దినోత్సవం'!




పెద్దపల్లి,సెప్టెంబర్ 09(జనంసాక్షి) : ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని, పల్లవి పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా, గర్వంగా జరుపుకున్నాము.విద్యార్థుల మనోహరమైన సాంస్కృతిక నృత్యాలు, గేయాల ఆలపన (పాటలు) మరియు సాంప్రదాయ పొడుపుకథలతో వేదికంతా ఎంతో సందడిగా మారింది.ఈ శుభసందర్భంలో టిఆర్ఎస్ ఏంపి పెద్దపల్లి జిల్లా నుండి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు మరియు జ్ఞాపికలు అందుకున్న మా సీనియర్ ఉపాధ్యాయులు ఎస్. సంతోష్ కుమార్ మరియు శారద ను పాఠశాల కరస్పాండెంట్ టి. శోభా రాణి ఘనంగా సత్కరించారు. ఉత్తమ పనివాతావరణాన్ని, దూరదృష్టి గల నాయకత్వాన్ని మరియు నిరంతర ప్రోత్సాహాన్ని అందిస్తున్నందుకు కృతజ్ఞతగా ఉపాధ్యాయులు కూడా కరస్పాండెంట్ టి. శోభా రాణి ని సత్కరించారు.అలాగే, మా పాఠశాల తెలుగు విభాగం తరపున కరస్పాండెంట్ శోభారాణి కి, ప్రిన్సిపాల్ జరీనా కి మరియు ప్రిన్సిపాల్ వాణి కి ప్రత్యేకంగా సత్కారం నిర్వహించారు..

# చైన్ స్నాచింగ్ లనే వృత్తిగా మార్చుకున్న ఉత్తరప్రదేశ్ కి చెందిన వ్యక్తి అరెస్ట్

పెద్దపల్లి,సెప్టెంబర్ 09(జనంసాక్షి) : నేరస్తులు ఇద్దరు ట్రైన్ లో వచ్చి ఇంటి బయట పార్క్ చేసిన బైక్ దొంగతనం చేసి, వాటిపై తిరుగుతూ రోడ్ లపై ఒంటరిగా ఉండే ఆడవ్యక్తిని టార్గెట్ చేసి వారి మేడలో నుండి బంగారు పుస్తెల త్రాడు/చైన్ లను లాక్కెల్లడం వీరి నేర విధానం. నిందితుడి వివరాలు వెల్లడించిన డీసీపీబిరామ్రెడ్డి.. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలిరామ్, తండ్రి పేరు:హరిసింగ్, వయస్సు:38 సంవత్సరాలు, ఖన్పూర్ కాల గ్రామం, ఉత్తరప్రదేశ్(రాష్ట్రం). స్వాధీన పరుచుకున్న పల్సర్ 220 బైక్ టీఎస్ ఎఫ్ జె3079పరారిలో వున్న నేరస్తుడు: కపిల్, తండ్రి పేరు:ముకేష్ అల్లావోద్దిన్ పూర్, ఉత్తరప్రదేశ్, నిందితులు నేరం చేసిన కేసుల వివరాలు నేరస్తుడు పాల వ్యాపారం చేస్తూ జీవించేవాడు. అతనిభార్య పేరు కమల గృహిణిగా జీవించును, వారికి ఇద్దరు కూతుర్లు మరియు ఒక కొడుకు సంతానం. నేరస్తుడు తన స్నేహితుడైన అల్లావోద్దిన్ పూర్ గ్రామానికి చెందిన కపిల్, తండ్రి :ముకేష్ వారి జల్సాల కోసం ఉత్తరప్రదేశ్ నుండి ట్రైన్ లో బయలుదేరి వేరేరాష్ట్రలలో గల టౌన్ ఏరియాలో దిగి ముందుగా బైక్ ను దొంగతనం చేసి దానిపై తిరుగుతూ రోడ్ పై ఒంటరిగా తిరుగుతున్న మహిళల మేడలో నుండి బంగారు చైన్లను తెంపుకోని పారిపోయి వాటిని అమ్ముకోవాలని నిర్ణయించుకున్నారు. వారు అనుకున్నట్లు ఉత్తరప్రదేశ్ నుండి ట్రైన్ లో బయలుదేరి తేది:30.03.2026 నాడు పెద్దపల్లి రైల్వేస్టేషన్ నందు దిగి రైల్వే కాలనీ నందు రాత్రి 7 గంటలకు ఒక ఇంటి ముందు పార్క్ చేసిన పల్సర్ బైక్ ను దొంగలించుకొని దానిపై పెద్దపల్లి పట్టణంలో తిరిగి రామగుండం వైపు వెళ్తూ రాత్రి అందాదా 8గంటలకు బంధంపల్లిలో ఇంటి ముందు రోడ్ పై ఒంటరిగా నిల్చోని వున్న వృద్దురాలు మేడలో నుండి రెండు తులాల బంగారు పుస్తెల త్రాడు ను లాక్కొని బైక్ పై రామగుండము వైపుకు పారిపోయినారు.అదేరోజు రాత్రి నేరుగా వారిద్దరూ అదే బైక్ పై రామగుండం టౌన్ చేరుకోగా రాత్రి అందాదా 8.45గంటలకు ఓల్డ్ బజార్ నందు రోడ్ పై వేరే మహిళతో మాట్లాడుతున్న ఓ మహిళ మేడలో నుండి 45 గ్రాముల బంగారు పుస్తేలత్రాడు లాక్కొని వెళ్ళినారు ఆతర్వాత బైక్ ను బల్లర్ష వద్ద పడేసి ట్రైన్ లో ఉత్తరప్రదేశ్ కు వెళ్ళినారు. ఆతర్వాత వారిద్దరు ట్రైన్ లో పెద్దపల్లి కి వచ్చి తేది 29.05.26 నాడు రాత్రి అందాద 8 గంటలకు పెద్దపల్లి బస్ స్టాండ్ ముందు పార్క్ చేసిన పల్సర్ బైక్ ను దొంగలించి పట్టణంలో మరియు గోదావరిఖని ఏరియాలో తిరిగినారు కాని వారు దొంగతనం చెయ్యడానికి ఎలాంటి అవకాశం రాకపోయేసరికి వారు దొంగలించిన బైక్ ను బెల్లంపల్లి వద్ద దాచి పెట్టి ట్రైన్ లో ఉత్తరప్రదేశ్ కు వెల్లడం జరిగిందన్నారు.ఆతర్వాత వారిద్దరు ట్రైన్ లో తేది 17.08.26 నాడు పెద్దపల్లికి వచ్చి రాత్రి అందాదా 8.30 గంటలకు పెద్దపల్లి పట్టణంలో కాలేజ్ మైదానం దగ్గరలో బైక్ ను దొంగతనం చేసి దానిపై పెద్దపల్లి పట్టణంలో తిరుగుతూ లక్ష్మి నగర్ నందు రోడ్ పై ఉన్న మహిళ మేడలో నుండి 30 గ్రాముల బంగారు పుస్తెలతాడు తెంపుకొని బైక్ పై ఇద్దరు పారిపోయినారు. ఆతర్వాత ఆ బైక్ ను వాంకిడి-బల్లర్ష మధ్య ఏరియాలో పడవేసి రైలు లో ఉత్తరప్రదేశ్ కి వెళ్ళడం జరిగినది.గత వరుస సంఘటనలను నిలువరించడానికి రామగుండం



పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, ఏసిపి.కృష్ణ పర్యవేక్షణలో ఒక స్పెషల్ టీం ను ఏర్పాటు చెయ్యడం జరిగిందని సి సి కెమెరాల ద్వారా మరియు సాంకేతికత ఆధారంగా నేరస్తులు ఉత్తరప్రదేశ్ కి చెందిన భవారియ గ్యాంగ్ వారని గుర్తించి స్పెషల్ టీం సభ్యులను ఉత్తరప్రదేశ్ కి పంపడం జరిగినది, వారు కీలక సమాచారాన్ని సేకరించి నేరస్తులు మళ్లీ పెద్దపల్లి వైపుకు వస్తున్నారనే విశ్వసనీయమైన సమాచారం మేరకు కలిరామ్ గతంలో దొంగలించిన బెల్లంపల్లి వద్ద దాచిన బైక్ ను తీసుకొని పెద్దపల్లి రైల్వే స్టేషన్ వద్దకు వచ్చి కపిల్ గురించి వేచి చూస్తుండగా బుధవారం అతడిని పట్టుకోవడం జరిగిందన్నారు. అతని వద్ద నుండి దొంగలించిన పల్సర్ బైక్ ను స్వాధీనం చేసుకోనైనది, విచారణలో కేసు సొత్తు పరారీలో వున్న కపిల్ వద్ద వున్నట్లు తెలిపినాడు.నేరస్తుడిని పట్టుకోవడంలో చాకచక్యం గా వ్యవహరించిన పెద్దపల్లి సీఐ కె.ప్రవీణ్ కుమార్, ఎస్ ఐ కె నరేష్, సి సి ఎస్ ఎస్సై ఎండినసీర్, హెడ్ కానిస్టేబుల్.సుధాకర్, పిసి ప్రభాకర్, కే విజయ్ కుమార్, బి ప్రేమ్ సాగర్ లను పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి,ఏసిపి జి కృష్ణ అభినందించారు.

### కుటుంబ సమేతంగా ఆదివారహస్వామిని దర్శించుకున్న ఎన్పీడీసీఎల్ పెద్దపల్లి ఎస్ఈ గంగాధర్

కమాన్ పూర్, సెప్టెంబర్ 09, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివరాహస్వామిని బుధవారం కుటుంబ సమేతంగా టీఎస్ ఎన్పీడీసీఎల్ పెద్దపల్లి ఎస్ఈ గంగాధర్ దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కాంత రెడ్డి దగ్గరుండి వారికి దర్శనం చేయించారు. ఆలయ అర్చకులు రామానుజాచార్యులు వేదమంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం వారిని ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కాంతరెడ్డి, డైరెక్టర్లు స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి శాల్వతో ఘనంగా సన్మానించారు.



## ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేసిన రుద్రంగి ఎమ్మార్పీఎస్ నాయకులు

రుద్రంగి సెప్టెంబర్ 9 (జనంసాక్షి)

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ లో జరిగిన ఎమ్మార్పీఎస్ మహాసభను రుద్రంగి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు విజయవంతం చేశారు.ఎస్సీ వర్గీకరణ సాధన కోసం వరంగల్ లో నిర్వహించిన ఈ భారీ మహాసభకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిగా మాదిగలు, ఎమ్మార్పీఎస్ శ్రేణులు హాజరయ్యారు.మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రుద్రంగి మండలం నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లి సభను విజయవంతం చేశారు.ఈ సభలో రుద్రంగి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ దయ్యాల నారాయణ, సీనియర్ నాయకుడు నరేష్, హనుమంతు లక్ష్మీరాజం, జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బిక్షపతి, ఎమ్మెస్పీ జిల్లా ఇంచార్జ్ కానాపురం లక్ష్మణ్, అడ్వకేట్ బొడ్డు నరేష్, రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్, గుండా థామస్, లక్ష్మణ్, సామెల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల ఇంచార్జ్ దయ్యాల నారాయణ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాటం ఆగదని, రుద్రంగి మండలం నుండి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి 35 వేల ఆర్థిక సాయం..
## యంగ్ డ్రాగన్ యూత్ ఆధ్వర్యంలో చెక్కు అందజేత

గంభీరావుపేట సెప్టెంబర్ 9 జనంసాక్షి:



మండలంలోని ముస్తఫానగర్ గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు పిట్ల అరుణ్‌కుమార్ (26) అనారోగ్యంతో కరీంనగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స మరణించినారు విషయం తెలుసుకున్న యంగ్ డ్రాగన్ యూత్ నాయకులు స్పందించి రూ.35 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా యువకుడి కుటుంబానికి రూ.35 వేల చెక్కును అందజేసి అండగా నిలిచారు. గ్రామానికి చెందిన పలువురు యూత్ నాయకులు కూడా తమ వంతు సాయం చేశారు.కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండ రమేష్, బండ సుదర్శన్, యూత్ నాయకులు బండ దేవయ్య, బండ రవికుమార్, బండ అంజయ్య, బండ నరేష్, గ్రామ యూత్ నాయకులు ప్రసాదరావు, దోమకొండ కృష్ణ, కాంత్ యాదవ్, కూడెల్లి ప్రవీణ్, సిరిపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన యూత్ నాయకులను గ్రామస్థులు అభినందించారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్

చిగురుమామిడి సెప్టెంబర్ 9(జనంసాక్షి):




ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను మండల ప్రజలు, పక్షదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని చిగురుమామిడి సబ్ ఇన్స్పెక్టర్ జగదీశ్వర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అవసరం కొద్దో లేదా ఆవేశం కొద్దో కోర్టుల చుట్టూ తిరుగుతూ కేసులతో ఇబ్బంది పడేవారు,పంతాలు మరియు పట్టింపులకు పోకుండా తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోవాలన్నారు.లోక్ అదాలత్ ద్వారా వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి ఇదొక మంచి అవకాశమని తెలిపారు.పరిష్కరించుకోదగ్గ కేసులు ఇవే.. ఈ లోక్ అదాలత్‌లో కింది కేసులను ఇరువర్గాల అంగీకారంతో రాజీ చేసుకోవచ్చని ఎస్సై వివరించారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పాత కేసులుభార్యాభర్తల మధ్య ఉన్న కుటుంబ వివాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులుకొట్లాటలు, గొడవలకు సంబంధించిన కేసులు,రోడ్డు ప్రమాదాల కేసులు,పేకాట,ఎక్సైజ్ సంబంధిత కేసులుదొంగతనం కేసులుచివరగా ఆయన మాట్లాడుతూ,కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని,డబ్బును వృథా చేసుకోకుండా,మానసిక ప్రశాంతత కోసం రాజీ మార్గాన్ని ఎంచుకోవడమే ఉత్తమమని సూచించారు.సమస్యల పరిష్కారం దిశగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని ఎస్సై జగదీశ్వర్ కోరారు.



## రుద్రంగి హైస్కూల్ లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

రుద్రంగి సెప్టెంబర్ 9 (జనంసాక్షి)

జెడ్.పి.హెచ్.ఎస్ రుద్రంగి పాఠశాల యందు ప్రజాకవి కాళోజీ నారాయణరావు గారి జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. సమ్మిరెడ్డి గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు తెలుగు భాష గొప్పదనాన్ని చాటే పాటలకు చక్కటి నృత్య ప్రదర్శనలు చేశారు.

**వీధి దీపాల పనులను పరిశీలించిన సర్పంచ్ పల్లె ప్రతిమ**

రామగిరి జనం సాక్షి :

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో చేపడుతున్న వీధి దీపాల ఏర్పాటు పనులను గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు బుధవారం పరిశీలించారు. గ్రామంలోని పలు వీధుల్లో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ దీపాలు, విద్యుత్ కనెక్షన్ల పనుల పురోగతిని ఆమె పరిశీలించి సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వీధిలో తగినంత వెలుతురు ఉండేలా వీధి దీపాల ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, భద్రతకు ఎలాంటి ఆటంకం లేకుండా అవసరమైన ప్రాంతాల్లో అదనపు దీపాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. వీధి దీపాల సక్రమ నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు పంచాయతీ తరఫున నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఘనంగా బోనాల జాతర జానపద కళాకారులతో నిర్వహణ..

### జానపద అకాడమీ యూనివర్సిటీ ఏర్పాటుకు డిమాండ్

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 09, ( జనంసాక్షి)



జానపద సకల వృత్తి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10న కరీంనగర్‌లో బోనాల జాతరను ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, వ్యవస్థాపక అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య గౌడ్ తెలిపారు. సర్కస్ గ్రౌండ్ నుంచి జాతర కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ జానపద కళారంగానికి మరింత గుర్తింపు, గౌరవం కల్పించేలా తెలంగాణ రాష్ట్ర జానపద అకాడమీ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ లక్ష్యంతో సుమారు 500 మంది జానపద కళాకారులతో బోనాల జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా స్థాయిలోని ప్రముఖ కళాకారులు, కవులు, సాహితీవేత్తలు, రాజకీయ ప్రముఖులు, జానపద కళాకారులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. జానపద కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంధ్య గౌడ్ కోరారు. జానపద కళారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు కళాకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి గౌరవ అధ్యక్షుడు కోదూరి పరుశరాములు గౌడ్ తదితరులు సహకరిస్తున్నట్లు తెలిపారు.

## చైన్ దొంగతనం చేసిన ముగ్గురు నిందితుల అరెస్ట్
## 1.5 తులాల బంగారం,బైక్ స్వాధీనం..

తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా రాయికల్ పోలీసులు ప్రజలకు సూచించారు.

## ఘనంగా మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం

మల్లాపూర్ సెప్టెంబర్09 (జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం?లపాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్లాపూర్ మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మల్లాపూర్ మండల విద్యాధికారి శ్రీ కేతిరి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల ప్రగతి, విద్యార్థుల సంఖ్య పెంపు, విద్యా ప్రమాణాల మెరుగుదల తదితర అంశాల్లో విశేష ప్రతిభ కనబరిచిన 11 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించి అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ కేతిరి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచడంతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి కృషి చేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయుడేనని అన్నారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచి, ఇదే స్ఫూర్తితో మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు.ప్రభుత్వ




పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని పెంచడంతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని, తద్వారా ప్రభుత్వ విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన ఆకాంక్షించారు.మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వారు. ఏ. చంద్రమోహన్ రెడ్డి ? ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మల్లాపూర్ పి. రమేష్ ? స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సిర్పూర్. జి. సౌజన్య ? స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మల్లాపూర్. ఎం. నరేష్ ? స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్త దామరాజపల్లి. ఎల్. రాజు ? ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల, వాల్గొండ. వి. సుమిత్రాదేవి ? ఎస్ జి టి ప్రాథమిక పాఠశాల, మొగిలిపేట. టి. గోవర్ధన్ ? ఎస్ జి టి ప్రాథమిక పాఠశాల, మల్లాపూర్. పి. అమరజ్యోతి ? సి ఆర్ టీ (హిందీ), కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మల్లాపూర్. కే. వెంకటేశ్వర్లు ? తెలంగాణ మోడల్ స్కూల్. ఎన్. వినోద్ ?వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్టాపూర్. సి.హెచ్. అపర్ణ ? ఎస్ జి టి , ప్రాథమిక పాఠశాల, సాతారం.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అలవాల శ్రీకాంత్, మల్లాపూర్ గ్రామ సర్పంచ్ లక్ష్మణ్, చిట్యాల లక్ష్మణ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు ఎంఆర్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.మండల స్థాయిలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను గుర్తించి, వారి సేవలను గౌరవించడం ద్వారా మిగతా ఉపాధ్యాయుల్లో కూడా మరింత స్ఫూర్తి, బాధ్యత, అంకితభావం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి శ్రీకాంత్ తెలిపారు

# ఇందూరు అభివృద్ధికి రూ. 200 కోట్లతో పాటు స్పెషల్ ఫండ్ ఇవ్వండి

## సీఎం రేవంత్ రెడ్డిని కోరిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా.

నిజామాబాదు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 జనంసాక్షి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి తక్షణమే ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎంను మర్యాద పూర్వకంగా కలిసిన ఆయన, నియోజకవర్గంలోని పలు కీలక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇందూరు నగర అభివృద్ధికి ప్రత్యేక నిధి కింద రూ. 200 కోట్లు కేటాయించాలని సీఎంను అభ్యర్థించారు. అలాగే నగరంలో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ సమస్యను నివారించేందుకు ఔటర్ రింగ్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. విద్యా, వైద్య రంగానికి పెద్దపీట వేస్తూ నగరంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తో పాటు, తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఫార్మసీ కళాశాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందూరు నగర సమగ్ర అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్‌ను తక్షణమే అమలు చేయాలి పెండింగ్‌లో ఉన్న కళాభారతి బిల్లులను వెంటనే విడుదల చేయాలి, రాజారాం స్టేడియం ఆధునీకీకరణతో పాటు, పాత కలెక్టరేట్ మైదానంలో సింథటిక్ ట్రాక్‌తో కూడిన స్టేడియం మరియు ఇండోర్ స్టేడియంను మంజూరు చేయాలి, ఇందూరు ఖిల్లా రామాలయం అభివృద్ధి, రాష్ట్రంలోనే చారిత్రాత్మకమైన ఇందూరు ఖిల్లా రామాలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంతో పాటు, ఆ ఆలయాన్ని రెవెన్యూ శాఖ నుంచి దేవాదాయ శాఖకు బదిలీ చేయాలి, జిల్లా జనరల్ ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించడంతో పాటు, వైద్యులు మరియు సిబ్బంది కొరతను తీర్చాలి, నిజామాబాద్ బస్టాండ్‌ను ప్రయాణికులకు అనుగుణంగా ఆధునీకరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోరారు. గతంలోనూ ఈ సమస్యలపై ప్రభుత్వానికి పలుమార్లు



విజ్ఞప్తి చేశామని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి నిధులు విడుదల చేస్తారన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు.

# ప్రజాకవి కాళోజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

### కాళోజీ జయంతి సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నివాళి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 జనంసాక్షి : ప్రజాకవి, తెలంగాణ వైతాళికుడు, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సమాజం, ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం కాళోజీ చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. కాళోజీ తన సాహిత్యం ద్వారా ప్రజల సమస్యలను, సామాజిక అసమానతలను, పాలకుల వైఖరిని ప్రశ్నిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. "నా గొడవ" వంటి రచనల ద్వారా సామాన్యుడి గొంతుకగా నిలిచారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో పాటు ప్రజాస్వామ్య విలువలు, మానవ హక్కులు, సామాజిక న్యాయం కోసం కాళోజీ జీవితాంతం పోరాడారని తెలిపారు. ఆయన రచనల్లో తెలంగాణ ప్రజల జీవన విధానం, యాస, భాష, సంస్కృతి ప్రతిబింబించాయని అన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించడం, అణగారిన వర్గాల తరఫున నిలబడటం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం వంటి కాళోజీ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాళోజీ స్ఫూర్తితో సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, మానవతా విలువలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం ఆయనకు దక్కిన అరుదైన గౌరవమని, తెలంగాణ భాష, యాస, సంస్కృతికి కాళోజీ చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఇందల్వాయి గ్రామంలో జిరాంజీ గ్రామ సభ నిర్వహణ



జనం సాక్షి ,ఇందల్వాయి ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో మంగళవారం మంగళవారం సర్పంచ్ లోకల్ గంగమని గంగారం ఉప సర్పంచ్ గౌడ్ అధ్యక్షతనలో గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి క్లుప్తంగా వివరించడం జరిగింది. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత రైతు పంట పొలాలలో పారం పండ్లు, పండ్ల తోటల పెంపకాలు వివిధ రకాల పనుల కోసం వివరించడం జరిగింది, ఆసక్తి కలిగిన రైతులు జాబ్ కార్డ్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ పట్టా పాస్బుక్ జిరాక్స్ జిరాక్సు సంబంధిత అధికారులకు అందజేయాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భరత్, హౌసింగ్ ఏఈ,ఫీల్డ్ అసిస్టెంట్ జెగ్గ రాములు,కారబార్ పోచయ్య వార్డ్ మెంబర్లు సంఘం పెద్ద సాయిలు, గ్రామస్తులు,ఉపాధి హామీ కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12 వ తేదిన జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పి జి జ్యోతి



ముస్తాబాద్ సెప్టెంబర్ 09 (జనంసాక్షి) ఈనెల12 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ,విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పద్ద దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ఎస్పి జ్యోతి సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని , డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పద్ద దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.



# రచనల ద్వారా చాటి చెప్పిన గొప్ప వ్యక్తి కాళోజి..

### - రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి..

గోదావరిఖని, జనంసాక్షి: తెలంగాణ కోసం జరిగిన పోరాటాల్లో పాల్గొనడంతో పాటు తెలంగాణ భాష, యాస , సంస్కృతి ప్రత్యేకతను తన రచనల ద్వారా చాటిచెప్పిన గొప్ప వ్యక్తి కాళోజీ నారాయణరావు అని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో కాళోజీ జయంతి ఉత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ కాళోజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలసాని తిరుపతి ,వడ్లూరి రవి , శంకర్ నాయక్ , నగర పాలక సంస్థ సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి , అసిస్టెంట్ కమిషనర్ సంపత్ కుమార్ , టి పి ఓ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా టి ఎం సి మౌనిక , నగర పాలక సంస్థ సిబ్బంది , పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



కరీంనగర్ టూ టౌన్ పోలీసుల ప్రకటన

కరీంనగర్ క్రైమ్ , సెప్టెంబర్ 9 (జనంసాక్షి ) : కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి అవుట్‌పోస్ట్ గేట్ ముందు సెప్టెంబర్ 8, రాత్రి 8:30 గంటల ప్రాంతంలో ఒక పురుషుడు, మృతి చెంది ఉన్నాడు. మృతుడు బిచ్చగాడిలా కనిపించే రూపంలో ఉన్నాడని, మృతి చెందడానికి కారణాలపై అనుమానాలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుని వివరాలు:వయస్సు: సుమారు 40 – 45 సంవత్సరాలుదుస్తులు: బూడిద రంగు (గ్రేయ్ ) గీతల షర్టు, బ్లూ కలర్ ప్యాంటుశారీరక గుర్తులు: మాసిన గడ్డం, నలుపు మరియు తెలుపు రంగు కలసిన వెంట్రుకలు ప్రస్తుతం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచారు. ఈ వ్యక్తికి సంబంధించిన బంధువులు గానీ, ఆచూకీ తెలిసిన వారు గానీ వెంటనే క్రింది ఫోన్ నంబర్లలో కరీంనగర్ టూ టౌన్ పోలీసులను సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. సంప్రదించాల్సిన నంబర్లు:?కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్: 83319 40593 ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్: 87126 70762

# వీణవంక లో మండల స్థాయి క్రీడ పోటీలు ప్రారంభం

## మండల విద్యాధికారి శోభారాణి



వీణవంక సెప్టెంబర్ 9 (జనం సాక్షి) వీణవంక మండల స్థాయి ఎస్.జి.ఎఫ్. క్రీడలు జడ్.పి.హెచ్.ఎస్ వీణవంక మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో క్రీడలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారిణి సుద్దాల శోభారాణి,సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి ఉపయోగపడతాయని తెలియజేసినారు.క్రీడల వల్ల అనేక రకాల ప్రయోజనాలు ఉంటాయని,ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, పాఠశాలల పీఈటీలు, ఉపాధ్యాయులు,క్రీడా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండల స్థాయి పాఠశాలల ఎంపిక పోటీలు ప్రారంభం

రాయికల్ సెప్టెంబర్ జనం సాక్షి : రాయికల్ లోని బాలుర ఉన్నత పాఠశాలల క్రీడల్లో భాగంగా బుధవారం రోజున అండర్ 14 మరియు 17 బాలికల కబడ్డీ ఖో ఖో వాలీ బాల్ ప్రైమరీ స్కూల్ క్రీడల ఎంపిక పోటీలు ప్రారంభం అయినట్లు మండల విద్యాధికారి రాఘవులు తెలిపారు. ఈ క్రీడల్లో16 పాఠశాల ల బాలికలు 400 మంది విద్యార్థినిలు పాల్గొన్నట్లు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక పాల్గొన్న వార్డు కౌన్సిలర్ పుర్రె శ్రీధర్ పాల్గొని క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ఆత్మ విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, సీనియర్ ఉపాధ్యాయులు రాజశేఖర్,రమేష్ లు మండల కన్వీనర్ రాజగోపాల్, పి డి లు క్రిష్ణ ప్రసాద్, గంగాధర్, సుజాత, రమేష్, కిషోర్, సుప్రియ, ప్రతాప్,గంగాధర్, రవీష్, బీమేష్, రాజేందర్, తుకారాం, లు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శవయాత్ర

**- ఎమ్మెల్యే శంకర్ దిష్టిబొమ్మ దగ్ధం!!!**

**- వీర్లపల్లి శంకర్ నోరు అదుపులో పెట్టుకో!!!**

**- నాలుక కోసేస్తాం!!!**

**- కెసిఆర్ మీద ఈగ వాలిన ఊరుకోం!!!**

**- బి ఆర్ ఎస్ పార్టీ నేతల హెచ్చరిక!!!**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 09(జనంసాక్షి) :** బిడ్డా!!!వీర్లపల్లి శంకర్ నీవెంత నీ బ్రతుకెన్తా, కెసిఆర్ పైనే అనుచిత వాక్యాలు చేస్తూ మాట్లాడుతావా!!నీ నాలుక కోసి వేస్తాం,కెసిఆర్ మీద ఈగ వాలిన తెలంగాణ రాష్ట్రం అల్లకల్లోలం అవుతుందని బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు గర్రెపల్లి మాజీ సింగల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ ఎంపీటీసీ సూరశ్యాం, పారుపల్లి గుణపతి, మైలారం నారాయణ, తిప్పారపు దయాకర్, క్యా దాసి చంద్రమౌళి, కోడం అజయ్, బోయిని రాజమల్లయ్య, అనుమాల బాబురావు, గరిగంటి కుమార్ బాబు,మొలుగూరి అంజయ్య గౌడ్, హెచ్చరించారు. బుధవారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కెసిఆర్ సచ్చిపోవాలంటూ చేసిన అనుచిత వాక్యాలకు నిరసనగా మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ వద్ద, వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడమే కాకుండా, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శవయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల మనోభావాల మేరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో, అభివృద్ధి చేసి చూపించిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు. అలాంటి కెసిఆర్ ను పట్టుకొని చచ్చిపోవాలంటూ మాట్లాడడం వీర్లపల్లి శంకర్ నీతి మాలిన పనికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే పదవికి వీర్లపల్లి శంకర్,అర్హుడు కాదని స్పష్టం చేశారు. ఏ నాలుకతో కేసీఆర్ పై అనుచిత వాక్యాలు చేశావో అదే నాలుకను కోసివేస్తామని హెచ్చరించారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే కేసీఆర్ కు క్షమాపణ చెప్పి, ముక్కు భూమికి రాయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన వీర్లపల్లి శంకర్ తన భాషను మార్చుకోవాలని, లేకపోతే ప్రజాక్షేత్రంలో శిక్షార్హున్వి అవుతావని హెచ్చరించారు. కెసిఆర్ ఒక్క పిలుపు ఇస్తే నీ అడ్రస్ గల్లంత అవుతుందని, షాద్నగర్ సాక్షిగా నీకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో షాద్నగర్లో నీకు డిపాజిట్ రాకుండా అడ్డుకుంటామని తెలిపారు. అంతకుముందు శవయాత్ర ఆందోళన కార్యక్రమాన్ని చేస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు, జూపల్లి సందీప్ రావు , సూర శ్యామ్, కొయ్యడ అరుణ్ కుమార్, గుర్రం శ్రీనివాస్,లను అంబేద్కర్ చౌరస్తా వద్ద అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో జూపల్లి సందీప్ రావు, సూర శ్యామ్, పారుపల్లి గుణపతి, మైలారం నారాయణ, తిప్పారపు దయాకర్, బోయిని రాజమల్లయ్య, క్య దాసి చంద్రమౌళి, కో డం అజయ్, అనుమాల బాబురావు, పసిడ్ల సంపత్, గుర్రం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు గట్టు శ్రీనివాస్, శీలం శంకర్, వేయికండ్ల నరేందర్, గందె మల్లికార్జున్, రాజారాం, గరిగంటి కుమార్, ఆరెపల్లి సరేష్, ఆరెపల్లి రాకేష్, తిప్పారపు లక్ష్మణ్, చుంచుల రాకేష్, అక్బర్,తో, పాటుబి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచులపై సర్కారు చిన్నచూపు

రామడుగు(జనంసాక్షి):



మాజీ సర్పంచ్లపై కాంగ్రెస్ సర్కార్ చిన్న చూపు చూస్తుందని సర్పంచుల సంఘం జేఏసీ జిల్లా ఉపాధ్యక్షురాలు పంజాల ప్రమీల జగన్మోహన్ గౌడ్ ఆరోపించారు పెండింగ్ బిల్లుల జాప్యంపై అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్తున్న వారిని బుధవారం స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జిల్లా అధికారుల ఒత్తిడి మేరకు గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో చోట్ల అధిక వడ్డీలకు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే బిల్లులు మంజూరు కాకపోగా వడ్డీల వాళ్లకు సమాధానం చెప్పలేక తీవ్రమానసిక వేదనకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఎందరో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇప్పటికైనా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్పందించి తక్షణమే బిల్లులు మంజూరయ్యే విధంగా లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులను సైతం ప్రస్తుత సర్పంచులు పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటున్నారని, ఇంకా ప్రారంభం కానీ పనులకు సైతం ముందస్తుగా బిల్లులు తీసుకుంటున్నారనిపేర్కొన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే నిధులను తక్షణమే మాజీ సర్పంచుల పెండింగ్ బకాయిలను చెల్లించే విధంగా జీవోను తీసి ఆదేశాలు ఇవ్వాలని కోరారు.



## వెలిచాలలో రామడుగు మండల స్థాయి క్రీడా పోటీలు

రామడుగు(జనంసాక్షి):

మండల స్థాయి అండర్-14, అండర్-17 బాలబాలికల క్రీడా పోటీలను మంగళవారం వెలిచాల గ్రామంలో నిర్వహించారు. ఈ పోటీల్లో భాగంగా కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ క్రీడాంశాల్లో విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి బాలురు, బాలికల జట్లు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో వేర్వేరుగా నిర్వహించిన ఈ పోటీల్లో గెలుపొందిన జట్లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కానున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడంతో పాటు, వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే ఈ పోటీల లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రంగనాథ శర్మ వెలిచాల సర్పంచ్ వీర్ల నరసింహారావు, వార్డు సభ్యులు, మండల జీఎఫ్ సెక్రటరీ దత్తాత్రేయ శర్మ, రమేష్ ఇజాజ్ రూపా రాణి వీరు పాల్ రెడ్డి, వెంకటలక్ష్మి పీఈటీలు, వివిధ ప్రైవేట్ పాఠశాలల పీఈటీలు జిల్లా పరిషత్ ఉన్నత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిప్పలపల్లి సర్పంచ్ గా గాడిచర్ల శ్రీనివాస్

ముస్తాబాద్ సెప్టెంబర్ 09 (జనం సాక్షి) ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో గతంలో ఉన్నటువంటి సర్పంచ్ అనారోగ్యంతో మృతి చెందాడు ఇప్పుడు పదవి బాధ్యతలు తీసుకున్న ఉపసర్పంచ్ గాడిచర్ల శ్రీనివాస్ నూతన సర్పంచ్ బాధ్యతలు స్వీకరించి నట్లు మండల అభివృద్ధి అధికారి లచ్చులు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. జాయింట్ చెక్ పవర్ గాడిచర్ల రామచంద్రంను నియమించారు. వారికి వార్డు సభ్యులు విరబోయిని విజయ, మ్యా కల లింగం, కోమ్మటి అంజలి,చందన అంజయ్య, తిమ్మాపురం నర్సవ్వ, సుద్దాల జ్యోతి, గాడిచర్ల రామచంద్రం మద్దతు తెలిపినట్లు. మండల అభివృద్ధి అధికారి లచ్చులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వైయిద్, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గం, పాల్గొన్నారు



## ప్రశాంత వాతావరణం లో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

**- మండపాల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి**

**- ప్రతి మండపం వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలి**

**- పెద్ద పల్లి డిసిపి బి రామ్ రెడ్డి**



**పెద్దపల్లి,సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించుకోవాలని పోలీస్ శాఖ సూచించిన నిబంధనలు పాటించాలని పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్లో బుధవారం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి మండపం వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని, సీసీ కెమెరాలు, కరెంటు, మండపం వద్ద రోజుకు ఇద్దరు లేదా ముగ్గురు ఆపలాగా ఉండాలని ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జన సమయంలో డీజే అనుమతి లేదని చట్టానికి వ్యతిరేకంగా ఎవరు చుట్టం కాదని సాంప్రదాయబద్ధంగా నిమజ్జనం ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎసిపి గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపాన్ని ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని, స్టేషన్లో అనుమతి పత్రం తీసుకోవాలని, గణేష్ మండపం వద్ద కస్తి ఉండాలని, ఎవరైనా మహిళల పట్ల ఎ సభ్యతంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. సోదరీ సోదర భావంతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని పోలీస్ శాఖకు సహకరించి నిమజ్జనం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ ఐ కే నరేష్, 2ఎ నరేశ్, రూరల్ ఎస్సై మధుకర్ పాల్గొన్నారు.

## సమస్య ఏదైనా!! వెంటనే పరిష్కారం!! అదే వేగోళం స్టైల్!!

**- దోమల నియంత్రణకు వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ శ్రీకారం!!**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 09(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో ఉన్నటువంటి దోమల బెడదను నియంత్రించడానికి 14 వ వార్డు కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా 14వ వార్డు ప్రజలు జ్వరాలతో బాధపడుతుండడంతో, దోమల నియంత్రణ కోసం చొరవ చూపాలని కాలనీవాసులు సూచించడంతో వెంటనే వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ ఫాగింగ్ మిషన్తో స్ప్రే చేయించారు. 14వ వార్డులో దగ్గరుండి స్ప్రే చేయిస్తూ, కౌన్సిలర్ ఆదర్శంగా నిలుస్తున్నారు. గతంలో పలువురు ఇదే కాలనీలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతుండడంతో వైద్య సిబ్బందికి సూచించి, వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉన్నారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ మాట్లాడుతూ, 14వ వార్డులో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్య పరిష్కారానికి ముందుంటానని స్పష్టం చేశారు. నిత్యం వార్డు ప్రజల కోసం వారి సంక్షేమం కోసం పనిచేస్తూ కౌన్సిలర్ పద్మ అబ్బయ్య గౌడ్ ఆదర్శంగా నిలుస్తున్నారు.

## క్రీడాపోటీల్లో సెయింట్ మెరీస్ పాఠశాల విద్యార్థులు సత్తా



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** సుల్తానాబాద్ లో నిర్వహిస్తున్న 70,వ ఎస్ జీఎఫ్ఐ మండల స్థాయి క్రీడాపోటీల్లో సెయింట్ మెరీస్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటి విజేతలుగా నిలిచారు. విజేతలుగా నిలిచిన వారిని పాఠశాల కరెస్పాండంట్ ప్రిన్సిపాల్ కాసు శౌ రెడ్డి సత్కరించి అభినందించారు. బాలుర 14 సంవత్సరాల లోపు విభాగంలో జి మణిదీప్ లాంగ్ జంప్ లో మొదటి స్థానం దక్కించుకునాడు. డిస్క్ త్రో లో ఎం మణికరణ్ రెండవ స్థానం కైవసం చేసుకున్నాడు. 14 సంవత్సరాల లోపు బాలికల విభాగం కబడ్డీ లో రెండవ స్థానం, 17 సంవత్సరాల లోపు బాలికల విభాగం కో-కో లో రెండవ స్థానం దక్కించుకొని తమ సత్తా చాటారు. వీరిని క్రీడాకారులుగా తీర్చి దిద్దిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రాకేష్ అహర్నిశలు శ్రమించి ముందువరుసలో నిలిపినందుకు గాను స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.